18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## అనంతపురం | శ్రీ సత్యసాయి

మంగళవారం | 04 మార్చి 2025 | పేజీలు 15

# కొత్త బడ్జెట్... రాష్ట్ర ఉజ్వల భవిష్యత్..

### అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు ఈ బడ్జెట్ దోహదపడుతుందని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం అసెంబ్లీలో బడ్జెట్ పై ఆయన ప్రసంగించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ రూపకల్పన జరిగిందని విశ్వాసం వ్యక్తపరిచారు. పూర్తి స్థాయి బడ్జెట్ లో సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వటంతో పాటు ఆర్థిక బలోపేతానికి ఎంతగానో ప్రయోజనం చేకూర్చుతోందన్నారు. కష్ట కాలంలో ఉన్నప్పుడే దేవుడు గుర్తుకు వస్తారన్నట్లుగా... జగన్



పాలనలో రాష్ట్రం చిన్నాభిన్నమైపోవడంతో ప్రజలకు చంద్రబాబు గుర్తుకు రావడం జరిగిందన్నారు. ఈ సంక్లిష్ట సమయంలో ఆయన అయితేనే రాష్ట్రాన్ని తిరిగి చక్కదిద్ది గాడిలో పెట్టగలరని ప్రజలు విశ్వసించారన్నారు. ప్రజాభీష్టం మేరకు కూటమి ప్రభుత్వం అన్ని రంగాలకు ప్రాదాన్యత నిస్తూ వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని జనరల్ వార్డుకు తీసుకురావడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్

మిగతా 3లో




# 'యూ'ట్యూబ్.. బొచ్చు బాస్!!

### పోలీస్ శాఖకు సవాల్ విసురుతున్న సైబర్ గాళ్లు

- బరితెగిస్తున్న ప్రమోటర్స్
- తల్లడిల్లుతున్న సామాన్య మధ్యతరగతి ప్రజానీకం
- కలవారిని మరో రకం టార్గెట్ తో దోపిడీ

ఇన్స్టెంట్ క్యాష్, ఇంట్లో ఉండి డబ్బు సంపాదించండి, వేగంగా డబ్బు సంపాదించండి, అంటూ ఇలా..సోషల్ మీడియా యాడ్ లతో సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దని ఎవరు ఎవరికి ఫోన్ చేసినా కాలర్ ట్యూన్ ద్వారా అనునిత్యం చెబుతున్నారు.

మిగతా 4లో

పోలీస్ విభాగం, న్యాయ విభాగం వల్లె వేసే మొదటి మాట ఇదే. తప్పు చేసిన వారు తప్పును ప్రోత్సహించిన వారు ఇద్దరూ నేరస్తులే. చేసిన వారి కన్నా ఆ దిశగా ప్రోత్సహించిన వారికే శిక్ష అధికం. అదే చట్టం అదే నీతి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలను కాపా డేందుకు కాల్స్‌కు కాలర్ ట్యూన్ గా అద్భుతమైన సమాచారాన్ని పొందపరిచింది. అదేందంటే అందరికీ తెలిసిందే ప్రతినిత్యం మనం వింటుందే. జాగ్రత్త... లాటరీ గెలిచారు.

**అనంతపురం మేజర్ న్యూస్ నెట్వర్క్**



### ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలపై

# ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలి

- వాట్సాప్ గవర్నెన్స్ పై విస్తృతంగా అవగాహన కల్పించాలి
- జిల్లాలో వసతి గృహాలను బాగు చేసే కార్యక్రమం మొదలు పెట్టాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురము మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలు వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. వినోద్ కుమార్ వి. సూచించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల,

మిగతా 2లో

## క్యాజువాలిటీ

# చిచ్చు రేపింది..



నగరంలోని ప్రభు త్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కి సంబంధించి సోమవారం ప్రచురితమైన సూపర్ స్పెషాలిటీలో క్యాజువాలిటీ చిచ్చు అనే కథనంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సోమవారం నిజంగానే చిచ్చు రేగింది.. ఏకంగా సోమవారం మధ్యాహ్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు అత్యవసరంగా సమావేశాన్ని నిర్వహించారు.

### గుట్టుచప్పుడు కాకుండా అత్యవసర సమావేశం

**ఆసుపత్రి సూపరిటెండెంట్ నేతృత్వంలో వ్యవహారం**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** గుట్టు చప్పుడు కాకుండా ఎలాంటి సమాచారాన్ని తెలపకుండా ఆసుపత్రి వర్గాలతో గుట్టుచప్పుడు కాకుండా సమావేశాన్ని నిర్వహించారు. ఆసుపత్రి వర్గాలు ఈనెల 18వ తేదీన క్యాజువాలిటీని ఏర్పాటు చేస్తామని చెబుతున్న నేపథ్యంలో కనీసం వెంటిలేటర్ పైప్ లైన్ కూడా అందించలేని దౌర్భాగ్యమైన క్యాజువాలిటీని కేవలం 10 రోజులలో ఎలా ఏర్పాటు చేస్తారంటూ వైద్యులు తామంతట తామే ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో క్యాజువాలిటీలో ఎలాంటి వసతులు కల్పించకుండా ఒక బెడ్ మీద ఇద్దరు లేక ముగ్గురు ఉంటూ అత్యంత దరిద్రమైన పరిస్థితుల్లో కనీసం మౌలిక వసతులు కూడా కల్పించలేని దుర్భరమైన పరిస్థితుల్లో కొనసాగుతున్న వాస్తవాలను కప్పిపుచ్చి ఎలాంటి మౌలిక వసతులు లేని క్యాజువాలిటీని కేవలం నామమాత్రంగా ఏర్పాటు చేస్తారా అంటూ ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అధికార యంత్రాంగం చేసే దౌర్భాగ్యమైన పనులకు వాటి మూల్యాన్ని అక్కడి సిబ్బంది రోగులు వారి సహాయకులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన

మిగతా 3లో



### పి-4 సర్వే పనులు

# వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 246 అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ ఆర్జీని ఆడిటింగ్ చేస్తారని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్ధవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం

మిగతా 2లో

## భర్త చనిపోయిన 2 నెలలోనే భార్యకు పింఛన్

### ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని అరవకూరు గ్రామపంచాయతీలో రెండు నెలలు వ్యవధిలోనే గ్రామంలో భర్త పింఛన్ భర్త చనిపోయిన వెంటనే భార్య పేరు పై రెండు నెలలు వ్యవధిలోనే మార్చడం జరిగింది. అరవకూరు గ్రామంలో టీడీపీ నాయకులు చొరవ తో ముగ్గురు వ్యక్తులు అయిన నడిపోలప్ప గారి అదెమ్మ.బండారు లక్ష్మీదేవి. గుగ్గిళ్ళ సరస్వతి వారికి చేయడంతో పింఛన్ దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం లో భర్త చనిపోయినా పింఛన్లు మాలాంటే వితంతువులుకు పింఛన్ ఇచ్చే నాదులే కరువయ్యారు. ఇప్పటికీ ఒక్క అరవకూరు గ్రామంలో అలాంటి వారు. దాదాపు 10ల సంఖ్యలో వున్నారు. అధికారులు చుట్టూ తిరుగుకుండా.. సచివాలయ అధికారులు. గ్రామంలో టీడీపీ నాయకులు మా ఇంటిదగ్గర కు వచ్చి. మాకు ఇలా పింఛన్లు ఇవ్వడం, మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అధికారులు వెల్ఫేర్ పావని, సెక్రటరీ వివేక్ రెడ్డి.వేటర్ని అసిస్టెంట్ రామాంజనేయులు. హౌసింగ్ సిబ్బంది సుధ, అరవకూరు గ్రామ టీడీపీ అధ్యక్షులు బంది శ్రీరాములు. మండల టీడీపి నాయకులు పుట్టా, నరేష్, గ్రామ టీడీపి నాయకులు కురుబ లక్ష్మీ నారాయణ, బండే అంజి, కనగణపల్లి సంజమ్మ, పిల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, ఆయకట్టు సబ్బుల శేఖర్, పూజారి సుబ్బారాయుడు, కురుబ నారాయణప్ప, చాకలి చిన్న సుబ్బయ్య. పాల్గొన్నారు.

## రబీ పంటల నమోదు వివరాలు... క్షేత్రస్థాయిలో పరిశీలన

### సూపర్ చెక్ రికార్డులను పరిశీలించిన జిల్లా ట్రైనీ కలెక్టర్ వినూత్న



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రబీ సీజన్‌లో సాగుచేసిన పంటల వివరాలను ఈ పంట నమోదు సూపర్ చెక్‌లో భాగంగా జిల్లా ట్రైనీ కలెక్టర్ వినూత్న సోమవారం మండల వ్యవసాయ అధికారి శుభకర్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా మండలంలోని పెద్ద ముష్టూర్ గ్రామానికి చెందిన చిన్న హనుమప్ప పొలాన్ని సందర్శించారు. అదేవిధంగా రాకెట్ల గ్రామానికి చెందిన రైతు ఉదయలక్ష్మి పొలాన్ని సందర్శించి ఈ పంట నమోదును పరిశీలించారు. రబీ సీజన్లో సాగైనా పంటలను ఈ పంటలో నమోదు చేసిన వివరాలు వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సూపర్ చెక్ లో భాగంగా ఈ పంట నమోదు రికార్డులను పరిశీలించారు. మండల వ్యాప్తంగా రబీలో రైతులు సాగుచేసిన ప్రతి ఎకరం పంట వివరాలను ఈ పంటలో నమోదు చేసినట్లు సహాయ కలెక్టర్ వినూత్నకు వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో బాల నాయక్, రైతు సేవా కేంద్రం సిబ్బంది భీమేష్, వీఆర్వో అరుణ, మండల వ్యవసాయ విస్తరణ అధికారి భరత్, రామ్మూర్తి, రాధిక గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలు

### - పట్టించుకోని అధికారులు - స్తంభాలు నేలకి ఒరిగితే... ప్రాణ నష్టమే



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రం నుండి ఉరవకొండకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు దిగువ గేరి నుండి మాల్యంకు వెళ్లే దారిలో ఉన్న ఉన్న పెద్ద లైన్ల గల విద్యుత్ స్తంభాలు కొన్ని నేలకు అలాగే ఆంజనేయస్వామి గుడి ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభం నేల ఓరిగింది. అలాగే ఉరవకొండ రోడ్డు చిన్న నాగలకట్ట సందులో ఉన్న విద్యుత్ స్తంభం కూలడానికి సిద్ధంగా ఉంది వీడిని తొలగించి నూతన స్తంభాలను అమర్చాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని విద్యుస్తంభాల విరిగిపడ్డా యి అంటే ప్రాణస్టం జరిగే అవకాశం ఉంది. వీటిని చూసి చూడనట్లుగా విద్యుత్ అధికారులున్నారు. విద్యుత్ స్తంభాలు ఇలాగే కొన్ని రోజులు అలాగే వదిలేస్తే ఆ వరుసలో ఉన్న విద్యుత్ స్తంభాలు ఒకటి ఒక టి వరుసగా విద్యుత్తు ఉన్న అన్ని స్తంభాలు నేలకు ఒరిగి వాలిపోవడంతో ఆ విద్యుత్ తీగల నుండి మనుషులకు పశువులకు ఆ దారిలో వెళుతున్న వారికి ప్రణ నష్టం జరిగే అవకాశం ఉన్నది అని ప్రజలు చెబుతున్నారు. కనీసం ఇకనైనా వీటిని గుర్తించి విద్యుత్ అధికారులు ఈ స్తంభాలను యాధ స్థానంలో కొత్త స్తంభాలు పెట్టాలని విద్యుత్ అధికారులు ప్రజలు కోరుతున్నారు. విద్యుస్తంభాలు కిందకు పడి ప్రాణ నష్టం జరిగిన తర్వాత మేలుకోవడం వలన ప్రయోజనం లేదు ముందుగానే స్పందించి విద్యుత్ స్తంభాలను మార్చి ప్రజల ప్రాణాలను కాపాడవల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

## పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనపై మంత్రి నారా లోకేష్‌కు విన్నవించిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



శింగనమల, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో ప్రహరి గోడల నిర్మాణాలు చేపట్టాలని,మౌలిక సదుపాయాల కల్పనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ విన్నవించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిందని పేర్కొన్నారు.నాడు-నేడు కార్యక్రమం కింద కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, పనులు పూర్తి చేయకుండా సగంలో ఆపేసారన్నారు.పాఠశాలలకు వైసీపీ పార్టీ రంగులు వేసి నిధులన్నీ దుర్వినియోగం చేశారని తెలిపారు.శింగనమల నియోజవర్గంలోని ప్రభుత్వ స్కూళ్లలో దాదాపు 35 స్కూళ్లకు కాంపౌండ్ గోడలు లేవని పేర్కొన్నారు. కొన్ని స్కూళ్లకు గోడలు ఉన్న లేనట్లే నని, ఎందుకంటే ఆ గోడలు ఎప్పుడు ఏ టైం కు కూలిపోతాయో తెలియని పరిస్థితి దాపురించిందని చెప్పారు. ముఖ్యంగా కేజీబీవీ బాలికల పాఠశాలలో కనీసం 5 అడుగుల ప్రహరీ గోడలు, ఫెన్సింగ్ లేకపోవడంతో ఆకతాయిలు జూదము ఆడడం, మద్యం సేవించే పరిస్థితులలో బాలికలకు రక్షణ లేదని వాపోయారు. పాఠశాల ఆవరణంలో కుక్కలు, పాములు, పశువులు సంచరిస్తూ, కాంపౌండ్ లో అపరిశుభ్రత నెలకొందన్నారు. వర్షాకాలంలో చెత్తా చెదరాలతో కూడిన నీరు పాఠశాల ఆవరణంలోకి రావడంతో విద్యార్థులు అనారోగ్యానికి గురి కావడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి మౌలిక సదుపాయాలు లేనందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికి ఆసక్తి చూపడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో స్కూల్ కాంపౌండ్ వాల్స్ ఎ కాకుండా, డ్రింకింగ్ వాటర్ సౌకర్యం, టాయిలెట్స్ ఏర్పాటు, అలాగే భద్రత కొరకు సీసీ కెమెరాలు, సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సభాపతి ద్వారా విద్యా శాఖ మంత్రి లోకేష్ ని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కోరారు.ముఖ్యంగా దేశంలో నే మొట్టమొదటి సరిగా మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ ను రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్ లో ఏర్పాటు చేసి, విద్యార్థుల తల్లిదండ్రులు ద్వారా సమస్యలు తెలుసుకునేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేష్ కి సభాపతి ద్వారా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అభినందనలు తెలియజేశారు.

## ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, మల్లికార్జున, ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 330 ఆర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ప్రత్యేక దృష్టి సారించి అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ని మొదలు పెట్టడం జరిగిందని, వాట్సాప్ గవర్నెన్స్ పై త్వరలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఐవిఆర్ఎస్ కాల్స్ చేయడం జరుగుతోందని, పెన్షన్లు ఇచ్చేటప్పుడు డబ్బులు తీసుకున్నారా, సక్రమంగా ఇస్తున్నారా లేదా ఆలస్యం చేస్తున్నారా, అంటూ పలు వివరాలు ఆరా తీస్తున్నారన్నారు. అక్కడ వచ్చిన పలు సమస్యలు తెలుసుకుని దానిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు పారదర్శకమైన పరిపాలన అందించాలన్నారు. ఐవిఆర్ఎస్ కాల్స్ వచ్చినప్పుడు సమస్య ఏంటి కనుక్కోవాలని, వాటిని పరిష్కరించాలన్నారు. కొన్ని కార్యాలయాలకు సంబంధించిన నివేదికలు వచ్చాయని, సమయానికి కార్యాలయాలకు వెళ్లడం లేదని, జిల్లా కార్యాలయంలో జిల్లా అధికారి ముందు సమయానికి రావాలని, కార్యాలయాల సమయాల్లో క్షేత్రస్థాయి అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉండాలన్నారు. తాను కూడా కార్యాలయంలో అందుబాటులో ఉంటానని, జిల్లా అధికారులు కూడా కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని, క్షేత్రస్థాయి అధికారులు కూడా సమయపాలన పాటించేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో హాస్టల్స్ బాగు చేసే కార్యక్రమం మొదలుపెట్టాలని, మండల ప్రత్యేక అధికారులు హాస్టల్స్ తనిఖీ ప్రారంభించాలని, హాస్టల్స్ అభివృద్ధికి మినరల్ ఫండ్స్ నుంచి నిధులు ఇవ్వడం జరిగిందని, వారు హాస్టల్ ని అడాప్ట్ చేసుకోవాలని, హాస్టల్లో పిల్లలు ఏం చేస్తున్నారు అనేది తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయాలన్నారు. కలెక్టరేట్ ని కూడా బాగు చేసే కార్యక్రమం చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో వివిధ కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులతో కలిసి అధికారులు పనిచేయాలన్నారు. ఇందులో ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు అన్ని శాఖల అధికారులు సహకారం అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామాల్లో తాగునీటి నాణ్యతను ఆర్డబ్ల్యూఎస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాకి సంబంధించి ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్ అధికారులు పెండింగ్ బిల్లుల గురించి తెలియజేయాలని, వాటి మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఏడు మండలాలను కరువు మండలాలుగా ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, ఆయా మండలాల ప్రత్యేక అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో నీటి పరీక్షలు జరగాలన్నారు. ఎక్కడా తాగునీటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పిడి సైలజ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డ్వామా పీడీ సలీమ్ భాష, డిటిసి వీర్రాజు, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## సంగమేశ్వర స్వామి రథ నిర్మాణమునకు 25,116/- అందజేసిన క్లాత్ మర్చంట్ సుధాకర్ నాయుడు



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణం కోసం క్లాత్ మర్చెంట్ సుధాకర్ నాయుడు 25,116/- రూపాయలు నగదు ను రథ నిర్మాణం కమిటీ సభ్యులు కరణం నాగరాజు కు సంగమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అందజేశారు, ఈ సందర్భంగా సుధాకర్ నాయుడు మాట్లాడుతూ శ్రీ శ్రీ సంగమేశ్వర స్వామి భక్తుడిగా నూతన రథ నిర్మాణానికి నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు, ఈ సందర్భంగా కరణం నాగరాజు మాట్లాడుతూ.. సుధాకర్ నాయుడు కుటుంబానికి సంగమేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, రథ నిర్మాణానికి ఇంకా దాతలు ముందుకు రావాలని తెలిపార్ను ఈ కార్యక్రమంలో రథ నిర్మాణం కమిటీ సభ్యులు కరణం నాగరాజు అంకే సంగప్ప, కుక్కపల్లి వెంకటయ్య,నాపా మల్లికార్జున నాయుడు,సన్నీరప్ప, తలారి రామకృష్ణ, అంకె రమేష్, అమిద్యాల రాము , దేవాలయ అర్చకులు మహేష్, జూనియర్ అసిస్టెంట్ సాయి, అటెండర్ సునీతమ్మ తోపాటు భక్తులు పాల్గొన్నారు.

## పి-4 సర్వే పనులు వేగవంతం చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

సమీక్షిస్తారన్నారు. అర్జీలు రీ-ఓపెన్ అయితే వాటికి కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లో అర్జీలు పెండింగ్ లో ఉండరాదని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్లైన్ లో వచ్చిన వినతులను చూడాలని, అలాగే వచ్చిన అర్జీలకు సరైన పరిష్కారం చూపుతూ, రీ ఓపెన్ కేసులు రాకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని అందరూ మండల ప్రత్యేక అధికారులు మీ మండలాల్లో జిఎస్డబ్ల్యూఎస్ సర్వేలు, పి4 సర్వేను పర్యవేక్షించాలని, ఎంఎస్ఎంఈ సర్వే పురోగతిని కూడా పర్యవేక్షించాలన్నారు.

## బెలుగుప్ప పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీ శ్రీనివాసులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్థానిక పోలీస్ స్టేషన్ ను గుంతకల్లు డివిజన్ డిఎస్పి శ్రీనివాసులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి స్టేషన్‌కు సంబంధించిన కేసులను రికార్డులను పరిశీలించి, క్రైమ్ స్థితిగతులను ఎస్ఐ శివ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డి.ఎస్.పి మాట్లాడుతూ ఎవరైనా గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతము కల్పించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే అసాంఘిక శక్తులపై నిఘ ఉంచి అడ్డుకట్టు వేస్తామని, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్సైకి సూచించారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



రాయదుర్గం, మేజర్ న్యూస్ : రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భారత్ ఆధ్వర్యంలో ద్వారక మాయి క్లినిక్ వారి సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ప్రముఖ ద్వారకమాయి క్లినిక్ కటారు పశుపతినాథ రెడ్డి, డాక్టర్ యువచంద్రిక బిపిటి వారి సహకారంతో రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భారత్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ రాయదుర్గం జనసేన ఇంచార్జ్ కారేగౌడ్ర మంజునాథ్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి సోమవారం రాయదుర్గం పట్టణంలోనే బళ్లారి రోడ్డులో శ్రీ బాల గంగాధర్ తిలక్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా కాలవ భరత్, కారేగౌడ్ర మంజునాథ్ గౌడ్ మాట్లాడుతూ ద్వారకమాయి క్లినిక్ పశుపతి నాథ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు. అలాగే మీరు రాసే పరీక్షలలో ఉత్తీర్ణత ర్యాంకు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నగరంలో భారీ అగ్ని ప్రమాదం

రూ.9 లక్షల నష్టం





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న రాజహంస అపార్ట్‌మెంట్ సమీపంలో ఆర్టీసీ కార్గోలో సోమవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. వినియోగదారులకు అందించాల్సిన అనేక రకాలైన కార్గో భారీ నిలువ ఉంచిన గోడౌన్ లో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో తెల్లవారుజామున పెద్ద ఎత్తున పొగలు వస్తున్న విషయాన్ని గమనించి సంబంధిత అధికారులకు సమాచారాన్ని అందజేశారు. దీంతో హుటాహుటిన అగ్నిమాపక శాఖ అధికారులు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను పూర్తిగా అదుపు చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ అగ్ని ప్రమాదం చోటు చేసుకుందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా వినియోగదారులకు చేర్చాల్సిన అనేక రకాలైన వస్తువులు ఉండడంతో మంటలు పూర్తిస్థాయిలో వ్యాపించడంతో పెద్ద స్థాయిలో నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనాకు అధికార యంత్రాంగం వచ్చారు. ఈ అగ్ని ప్రమాదంలో రూ. తొమ్మిది లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని వారు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఈ అంశానికి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# కొత్త బడ్జెట్... రాష్ట్ర ఉజ్వల భవిష్యత్.

›› మొదటి పేజీ తరువాయి

రూ.3.22 లక్షల కోట్లతో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా మీడియాలో, పత్రికల్లో, ప్రజల్లో జరుగుతున్న విస్తృత చర్చనే ఈ బడ్జెట్ ప్రజామోదం పొందిందని రుజువు చేస్తోందన్నారు. ప్రజలకు చంద్రబాబు పాలనపై విశ్వాసం పెంచిందన్నారు. 1995, 2014లో రాష్ట్రంలో ఉన్న క్లిష్ట పరిస్థితుల్లో అధికారం చేపట్టిన చంద్రబాబు తనకున్న పాలన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లారన్నారు. అదే పరిస్థితి నేడు జగన్ పాలన తరువాత రాష్ట్రంలో ఎదురైతే 2024 లో మరోసారి ఆ అనుభవశాలినే ప్రజలు ఏరికోరి ఎన్నుకొన్నారన్నారు. రాష్ట్ర విభజనతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు, విద్యుత్ సంక్షోభం, రాజధాని సమస్య, ఇతరత్రా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రాన్ని 2014 తరువాత ఐదేళ్ల పాలనలో ఓ గాడికి తీసుకువచ్చారన్నారు. రాష్ట్రాభివృద్ధికి 2014–19లో చంద్రబాబు బలమైన పునాదులు వేయడంతోనే... తరువాతి ఐదేళ్ళలో జగన్ ఎంత విధ్వంసం సృష్టించినా, అరాచక, దోపిడీ పర్వానికి పాల్పడినా తట్టుకోగలిగిందన్నారు. నిజం చెప్పాలంటే... కరోనా కంటే అత్యంత ప్రమాదకరమైన జబ్బు జగన్ పాలనలో ప్రజలకు ఎదురైందన్నారు. అభివృద్ధిలో రాష్ట్రాన్ని పదేళ్ళ వెనక్కు నెట్టినా, లక్షల కోట్ల అప్పుతో తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కి రాష్ట్రాన్ని తీసుకెళ్లినా దేశ ప్రధాని మోదీ సహకారం, చంద్రబాబు నాయకత్వం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల ఆధ్వర్యంలో రాష్ట్రంలో అందమైన రాజధాని నిర్మాణంతో పాటు రాష్ట్ర భవిష్యత్తు ను మార్చే పోలవరం సాగునీటి ప్రాజెక్టు పూర్తి చేసుకునే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. రాష్ట్ర దిశ, దశను మార్చే నదుల అనుసంధానం ప్రక్రియ పూర్తియితే దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నవ్యాంధ్రప్రదేశ్ పేరు ప్రఖ్యాతులు అందుకొంటుందని కాలవ ఆశాభావం వ్యక్తపరిచారు.



# ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకోవాలి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకోవాలని, బహిరంగ మలవిసర్జన కు దూరంగా ఉండాలని వజ్రకరూర్ మండల విస్తరణ అధికారి దామోదర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ మంజునాథ్ తెలిపారు. సోమవారం వజ్రకరూర్ మండల విస్తరణ అధికారి స్థానిక పంచాయతీ కార్యదర్శులు శిల్ప, పవికేరి మహేష్, బాల వెంకటేశులు తో కలిసి నింబగల్, నేరమెట్ల, రేణు మాకులపల్లి లో గ్రామస్తులకు వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకుని వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీంతో దోమల ఉధృతి తగ్గి, గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాలు సోకే అవకాశం ఉండదని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి క్లాప్ మిత్రులకు అందించి సహకరించాలన్నారు. తడి చెత్త, పొడి చెత్తను గ్రామ శివారులోని సంపద సృష్టి కేంద్రాలకు తరలించి అక్కడ వ్యర్థాలతో వర్మీ కంపోస్ట్ తయారు చేస్తారని అవగాహన కల్పించారు. తయారైన ఎరువును రైతులకు విక్రయించి పంచాయితీ ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు చేపట్టాలని మండల విస్తరణ అధికారి దామోదర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జున, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయి వంశీకృష్ణ, డిజిటల్ అసిస్టెంట్ అహ్మద్, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్లు జయప్రకాష్ గౌడ్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాజువాలిటీ చిచ్చు రేపింది..

›› మొదటి పేజీ తరువాయి

ఆసుపత్రిలో ఉన్న క్యాజువాలిటీ, ఏఎంసీలలో కనీసం స్ట్రెచ్చర్, వీల్ చైర్ కూడా లేని దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. వీటి గురించి పూర్తిస్థాయిలో సమాచారం ఉన్న అధికారుల నిర్లక్ష్యం కారణంగా రాత్రి సమయాలలో రోగులు పడే అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. కేవలం చుట్టపు చూపుగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం నిర్లక్ష్య ధోరణితో ప్రజలు పడుతున్న అవస్థలు వారికి ఏమాత్రం లెక్కకు రావడం లేదు. ఇప్పటికైనా అధికారులు తమ మొద్దు నిద్రను వీడి సౌకర్యాల కల్పనతో క్యాజువాలిటీని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# కవర్ల వినియోగంతో మామిడి పంట దిగుబడి ఆశాజనకం

ఉరవకొండ డివిజన్ ఉద్యాన అధికారి నెట్టికంటయ్య



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** డివిజన్ పరిధిలో మామిడి రైతులు 45 రోజులు వయసున్న మామిడి పండ్లకు కవర్లను వినియోగిస్తే పంట దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని ఉద్యాన శాఖ అధికారి నెట్టికంటయ్య తెలిపారు. పట్టణములోని ఉద్యాన శాఖ కార్యాలయంలో సోమవారం ఉద్యాన అధికారి నెట్టికంటయ్య విలేకరులతో మాట్లాడారు. మామిడి పంట నాణ్యతతో పాటు పంటను ఎలాంటి పురుగు ఆశించకుండా వాటి రక్షణకు ఉద్యాన శాఖ 50 శాతం సబ్సిడీతో కవర్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్క రైతుకు 1.0 హెక్టార్ కు అవసరమైనన్ని కవర్లు ఇవ్వనున్నట్లు గుర్తు చేశారు. ఒక హెక్టార్ కు పదివేల కవర్ల చొప్పున అవసరం ఉంటుందని, ఒక్కొక్క కవరు ఖరీదు రూ.2ల చొప్పున 10 వేల కవర్లకు 20వేల వ్యయం అవుతుందని తెలిపారు. ఇందులో 50 శాతం సబ్సిడీతో రూ.10వేలు చొప్పున రైతు ఖాతాకు జమ అవుతుందని చెప్పారు. కవర్ల వినియోగంతో మామిడి పండు నాణ్యతతో పాటు ఎలాంటి మచ్చలు లేకుండా కాయ బరువు పెరిగి ఆశించినంత దిగుబడి రైతుకు లభిస్తుందని గుర్తు చేశారు. కవర్లు వాడితే పంటకు ఎలాంటి పురుగు సోకే ఆస్కారం ఉండదని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన అధికారి నెట్టికంటయ్య పిలుపునిచ్చారు.

# అనంతపురం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన జయన్న



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి జయన్న వినతి పత్రం సమర్పించారు. నేను గత 17సంవత్సరాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ చాలా మంది పేద విద్యార్థులకు (అమ్మ నాన్న) లేని విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ను అందిస్తూ చదువుకోవాలన్న ఆశక్తి ఉన్న విద్యార్థులకు తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం చేస్తూ ముందుకు వెళుతున్నాను. మా సొంత ఊరు యర్రగుంట గ్రామం కుందుర్పి మండలంలో తన పొలం ను కబ్జా చేశారు. తన వద్ద నా పొలానికి సంబంధించిన పట్టా పాసు పుస్తకాలు ఉన్నప్పటికీ దౌర్జన్యం చేసి ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని కలెక్టర్ ని కోరగా పరిశీలించి తప్పకుండా న్యాయం చేస్తామని కలెక్టర్ తెలిపినట్లు జయన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వసంత్ కుమార్, రాజేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయం దగ్గర మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి

కూడేరు యంపిటిసి తోపుదుర్తి లక్ష్మీదేవి



**కూడేరు మేజర్ న్యూస్ :** శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానం వద్ద మహిళా భక్తులకు మరుగుదొడ్లు సౌకర్యం లేదని, అలాగే స్నానపు గదులు లేవని, రాత్రి వేళల్లో దేవాలయం వద్ద నిద్రించే సమయంలో ఆరు బయట నిద్రిస్తున్నామని, రక్షణ లేని విషయం భాధాకరమన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. తమ వద్ద రూ.3 లక్షలు రూపాయలు నిధులు ఉన్నాయని కూడేరు ఎంపిటిసి తోపుదుర్తి వెంకటలక్ష్మి భర్త తోపుదుర్తి రామాంజనేయులు దేవాదాయ శాఖ ఈఓ రమేష్ బాబుతో మాట్లాడారు. ఈ సంధర్భంగా ఈఓ తెలియజేస్తూ నేను వచ్చి ఎక్కడ మరుగుదొడ్లు నిర్మిస్తే బాగుంటుది అనే విషయంలో తాను మార్కింగ్ ఇస్తానన్నారు. వెంటనే స్నానము గదులు, మరుగుదొడ్లు నిర్మిస్తామని ఎంపిటిసి భర్త ఈఓ వద్ద సోమవారం తెలియజేశారు. ఇటీవల దేవాలయం వద్ద మహిళా భక్తులకు వసతులు లేక ఇక్కట్లు అనే కథనం వెలువడిన విషయం పాఠకులకు తెలిసిందే.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 ట్రాక్టర్లు జప్తు

**పరిగి మేజర్ న్యూస్:** అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు.ఈ సంఘటన మండలం లో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను శాసనకోట పెన్నానది వాగులోనుంచి మడకశిర తరలిస్తుండగా పరిగి ఎస్ఐ రంగడు యాదవ్ పట్టుకున్నట్లు తెలిపారు.జప్తు చేసిన ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులకు సిఫారసు చేసామని తెలిపారు. అనంతరం ఎస్ఐ రంగడు యాదవ్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్టులు తమ దృష్టికి తెస్తే తగు చర్యలు తీసుకొంటామని వివరించారు.

# జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి అరికేరి జీవన్ కుమార్ వివాహ మహోత్సవానికి హాజరైన నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం పట్టణం శ్రీ చౌడేశ్వరి తోగటవీర క్షత్రియ భవన్ నందు జరిగిన అనంతపురం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి అరికేరి జీవన్ కుమార్, లాస్య (ప్రవల్లిక) ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అరికెరి జీవన్ కుమార్, లాస్య ప్రవల్లిక, రవితేజ, జిలాన్, మహేష్ ఇంద్ర, పవన్, ఆర్ సి సురేష్ తదితరులు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభకార్యంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సిపిఎం, వైఎస్ఆర్‌పి నుంచి సిపిఐ పార్టీలోకి 30 కుటుంబాలు చేరిక



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సిపిఐ పట్టణ పార్టీ చేస్తున్న కార్యక్రమాలపై ఆకర్షితులై సిపిఎం పార్టీ నుండి అలాగే వైఎస్సార్ పార్టీ నుంచి 30 కుటుంబాలు గుంతకల్లు సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవిందు, నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, పట్టణ కార్యదర్శి ఎస్ గోపినాథ్ ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు దాసరి శ్రీనివాసులు, నాగార్జున అనుచర వర్గానికి అలాగే ఐదవ వార్డు వైఎస్ఆర్‌పి నుంచి మధు వర్గానికి సిపిఐ పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు తలారి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర సిపిఐ నాయకులు ప్రసాదు, నూర్ మొహమ్మద్, వెంకట నాయక్, కొండయ్య, ఆటో సూరి, శివ వలి, భాష తదితరులు పాల్గొన్నారు. సిపిఐ పార్టీలో చేరిన వారు సిపిఎం నాయకులు దాసరి శ్రీనివాసులు, జగ్జీవన్ రాయి కాలనీ శాఖ కార్యదర్శి నాగార్జున, దాసరి వికాస్, మహమ్మద్ గౌస్, షఫీ, జయరాం, మోహన్ కుమార్, వినయ్ ప్రతాప్, 5వ వార్డు వైఎస్ఆర్‌పి నాయకులు మధుబాబు, భూలక్ష్మి, మోహన్, కాజా, చంద్రనాయక్, లక్ష్మీ స్వరూప, పూర్ణ శోభ, శోభా నాయక్, లాలమ్మ, సులోచన, లక్ష్మీదేవి, సరోజనమ్మ తదితరులు చేరిన వారిలో కలరు.




# భళా వినోద్ కుమార్ !

### రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అద్భుత సందేశం

### అనంత వాహన ప్రేమికులను ఆలోచనలో పడేసిన వైనం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** భళా వినోద్ కుమార్, మీ సందేశం అద్భుతం. ప్రతి ఒక్కరిని ఆలోచనలో పడేసి జాగ్రత్తగా జీవించండి అంటూ చెబుతున్న మీ మాటలు నిజంగా అదుర్స్. ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల, కారు నడిపే సమయంలో సీటు బెల్టు ధరించకపోవడం వల్ల , మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం ద్వారా కలిగే ప్రమాదాన్ని, జరిగే నష్టాన్ని చక్కగా అర్థమయ్యేలా అనంత ప్రజలందరికీ మీరు ఇచ్చిన సందేశం నిజంగా చాలా బాగుంది. ఒక్క అనంతపురం జిల్లాలోనే 2024లో రోడ్డు ప్రమాదాల ద్వారా 343 మంది చనిపో యారని, వీరంతా ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లే భౌతికం గా లేకుండా పోయారని, వారికి సంబంధించిన కుటుంబాలు కూడా పెద్ద దిక్కును కోల్పోయి అనాథలుగా మారిపోయారని వివరించారు. ఇంటి నుండి వ్యాపారం కోసమని, ఉద్యోగం కోసమని బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరు క్షేమంగా మళ్ళీ ఇంటికి తిరిగి రావాలంటే ద్విచక్ర వాహనం నడిపే సమయంలో కచ్చితంగా ఐ ఎస్ ఐ మార్కు, సిమ్ గార్డ్ కలిగిన హెల్మెట్ ధరించాలని, అదేవిధంగా కారు నడిపే సమయంలో సీటు బెల్టు ధరించాలని తెలియజేశారు. క్షేమంగా ఉండండి జాగ్రత్తగా ఉండండి అంటూ జిల్లా కలెక్టర్ ఇచ్చిన సందేశం ఆలకించిన ప్రతి ఒక్కరిని సూపర్ గా ఉందంటూ ఆలోచనలో పడేసింది అని చెప్పవచ్చు.

## నూతన రథం నిర్మాణానికి భారీ విరాళాలు

### ముందుకు వస్తున్న దాతలు

### రథ నిర్మాణం కమిటీ సభ్యులు కరణం నాగరాజు



**కూడేరు మేజర్ న్యూస్ :** జోడి లింగాల శ్రీ సంగమేశ్వరస్వామి దేవసస్థానం పాత రథం స్థానంలో నూతన రథం తయారు అవుతోం ది. సుమారు 28 రోజులు నుండి నూతన రథం నిర్మాణం స్పీడు అందుకుంది. వచ్చే బ్రహ్మోత్స వాలకు నూతన రథంను సిద్ధం చేయాలనే ఆలోచన రథ నిర్మాణ కమిటీ సభ్యులు కరణం నాగరాజు, నూతన పాటి విశ్వనాథ్ తెలిపారు. ఈ రథం నిర్మాణంనకు దేవాలయం మాజీ ధర్మకర్త కూడేరు రామదుర్గం కిష్టప్ప, వారి భార్య లక్ష్మి దేవి 50,116 రూపాయలు విరాళం ఇచ్చారని నాగరాజు పేర్కొన్నారు. అలాగే మరో దాత కుమ్మరి నల్లమ్మ భర్త కుమ్మరి ఓబుళప్ప రూ: 50,116 లు విరాళం అందజేశారు. మరో దాత కటిక లక్ష్మి బాయి భర్త కీ"శే" కటిక ఛత్వాజీ రావు 25000/- విరాళం అందించినట్లు వివరించారు. తలుపూరు సి. రామిరెడ్డి రూ. 10,000/- లు కటిక బీజపూర్ నరసింగ రావ్ 10,000/-విరాళం అం దించారని రథ నిర్మాణ కమిటీ సభ్యులు అంకే సంగప్ప, కుక్కపల్లి వెంకట య్య,నాపా మల్లికార్జున నాయుడు, సన్నీరప్ప, తలారి రామకృష్ణ, అంకె రమేష్, హరిజన సంగప్ప, దేవాలయ అర్చకులు మహేష్, జూనియర్ అసిస్టెంట్ సాయి, అటెండర్ సునీతమ్మ తోపాటు భక్తులు పాల్గొన్నారు.

## వైసిపి మండల యూత్ అధ్యక్షుడిగా కురుబ తేజ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం బ్రహ్మస ముద్రం గ్రామానికి చెందిన కురువ తేజ కనేకల్ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయువత అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకు న్నట్లు కనేకల్ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన మండల యు వ అధ్యక్షులు కురువ తేజ సోమవారం రాయదుర్గం నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ మెట్టు గోవింద్ రెడ్డిని కలసి శాలువా కప్పి పూలమాలతో సత్కరిం చారు. కార్యక్రమంలో ఏవన్ కాంట్రాక్టర్ వైసీపీ సీనియర్ నాయకుడు జయరాం రెడ్డి, మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానం దరెడ్డి, ఆర్కే బద్రి మల్లికార్జున్ గౌడ, లోకేష్ గౌడ, కిషోర్ గౌడ, భాష పాల్గొన్నారు.

# కన్నుల పండువగా బొమ్మలింగేశ్వర కేతలింగేశ్వర జాతర కార్యక్రమాలు





### లక్షల సంఖ్యలో పాల్గొన్న భక్తులు

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అమిలినేని

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మూడు రోజులుగా జరుగుతున్న బొమ్మలింగేశ్వర, కేతలింగేశ్వర ఎల్లమ్మదేవత ప్రత్యేక జాతర కార్యక్రమాలు సోమవారం ముగిసాయి. 90 సంవత్సరాలు తర్వాత జరిగిన ఈజాతర మహోత్సవం ఓవ్యవసాయ తోటలోని ఏర్పాటు చేశారు. నియోజకవర్గ పరదిలోనే కాకుండా వివిధ ప్రాంతాల్లో ఉన్న యాదవ 101 గుడికట్టుకు సంబంధించిన దేవుళ్ళు మరియు యాదవులు పాల్గొన్నారు. గత మూడురోజుల నుండి బెస్తరపల్లి గ్రామంలో ఆకాశం చిల్లుపడిందా లేదా భూమి బద్దలైందా ఇంతమంది జనం ఒకే చోట పోగయ్యారన్న ఆశ్చర్యాన్ని కలిగించే విధంగా ప్రజలు వచ్చారు. కొండకు మెట్లు ఏర్పాటుచేసిన ప్రధాత సేవా కార్యక్రమాలకు మారుపేరైన ప్రముఖ పారిశ్రామికవ్యక్తి బికే కృష్ణమూర్తి లక్షలాది మంది భక్తులకు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసి తన ప్రత్యేక తను చాటుకున్నారు. పార్టీలకతీగతంగా వందల సంఖ్యలో ప్రజలు దేవుళ్ళను దర్శనం చేసుకుని పండ్లు, ఫలహారాలు సమర్పించి వారు మొక్కుబడులు తీర్చుకుని ఉచిత అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేందర్ బాబు ఒకేచోట ఇంతమంది భక్తులు హాజరు కావడం చాలా సంతోషంతో ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. అనంతరం అఖిలభారత యాదవసంఘం జిల్లాఅధ్యక్షులు కుబేరయాదవ్ తో కలిసి ఎమ్మెల్యే స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయనతోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన యాదవ కులసంఘ పెద్దలు పాల్గొన్నారు. లక్షలాదిమంది భక్తులు పాల్గొనడంతో అంగరంగ వైభవంగా సంబర మహోత్సవాలు జరిపారు. వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న యాదవకులసంఘ పెద్దలు వారి గుడికట్టు దేవుళ్ళకు ప్రత్యేకపూజలు జరిపించడం ప్రజలను బాగా ఆకట్టుకుంది.

# హంద్రీనీవా లైనింగ్ పనులను ఆపండి..

### మండల ఎంపీపీ నారాయణరెడ్డి

### కూడేరు మండలంలో బీడుగా మారనన్న లక్షల ఎకరాలు...

### హంద్రీనీవా లైనింగ్ (కాంక్రీట్) కమిషన్ల కోసం

### రైతులను అన్యాయం చేస్తారా..!

### లైనింగ్ కాంక్రీట్ పనులతో భూగర్భ జలాల అడుగంటే ప్రమాదం

**కూడేరు మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం లోని జీడిపల్లి రిజర్వాయర్ హంద్రీనీవా ద్వారాకూడేరు మండలంలోని ప్రజల దాహార్తిని తీరుస్తూ వేలాది ఎకరాల రైతుల సాగునీటి కల్పతరువుగా నిలిచింది. ఇటీవల కూటమి ప్రభుత్వం జీడిపల్లి రిజర్వాయర్,హంద్రీనీవా కాలువకు 1000 కోట్ల టెండర్ తో లైనింగ్ (కాంక్రీట్) పనులకు ముహూర్తం ఖరారు చేయడంతో హంద్రీనీవా పరివాహక ప్రాంతాల రైతుల పరిస్థితిని బాధ్యత రాహిత్యంగా మార్చబోతోందిని ఎంపీపీ నారాయణరెడ్డి అన్నారు.హంద్రీనీవా పరివాహక ప్రాంత రైతులు గత 15 సంవత్సరాలుగా జీడిపల్లి రిజర్వాయర్ నుండి హెచ్ ఎన్ ఎస్ ఎస్ పై ఆధారపడే వేలాది ఎకరాలలో వరి,వేరుశనగ, పండ్ల తోటలు సాగు చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నారు. ఇటీవల కూటమిప్రభుత్వంఅనాలోచిత నిర్ణయాలతో లైనింగ్ కాంక్రీట్ పనులను మొదలు పెట్టడంతో వేలాది



ఎకరాలు, పంట పొలాలు లక్షల మంది రైతులును నిరాశ్రయులను చేయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్టు కనిపిస్తోందని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, హంద్రీనీవాక పరివాహక ప్రాంతంలో లక్షల ఎకరాలకు సాగుకు నీరు అందక భూగర్భ జలాలు అడగంటి పంటలు నష్టపోయే ప్రమాదం ఉందని లక్షల ఎకరాలు బీడుగ మారే అవకాశం ఉన్నదని ఎంపీపీ నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. హంద్రీనీవా సాగునీరు పరివాహక ప్రాంతమైన జీడిపల్లి నుండి మొదలు కూడేరు మండలం ఎం ఎం హళ్లి, జయపురం, చోళ సముద్రం,పి. నారాయణపురం, కరుట్లపల్లి, తిమ్మాపురం వరకు దాదాపు 34 కిలోమీటర్ల మేరా హంద్రీనీవా కాలువకు కాంక్రీట్ పనులకు శ్రీకారంతో మండలంలోని పలు గ్రామాలు రైతులు పంట పొలాలు బీడుగా మారే అవకాశం ఉందిని ఎంపీపీ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ తోపుదుర్తి రామాంజనేయులు, సోమవారం ఆయా ప్రాంత రైతులతో చర్చించారు. కూడేరు మండల హంద్రీనీవా పరివాహక ప్రాంత రైతులతో కూటమి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు ఆలోచనలు గురించి లైనింగ్ పనులతో పొంచి ఉన్న ప్రమాదాన్ని రైతులకు వివరించారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ పరివాహక ప్రాంత రైతులు ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన ఆలోచనలను రైతుల గమనిస్తూనే ఉన్నారని హంద్రీనీవా లైనింగ్ కాంక్రీట్ పనులను, కమిషన్ల కోసమే చేపట్టడంతో హంద్రీనీవా రైతుల ప్రతి ఒక్కరు ఇది గమనించాలని ఆయన ప్రజలకు తెలియజేశారు.

# 'యూ'ట్యూబ్.. బొచ్చు బాస్!!

▸▸ మొదటి పేజీ తరువాయి

అయితే.. ఎవరు ఎన్ని చెప్పినా, జిల్లా ఎస్పీ జగదీష్ లాంటి నిజాయితీపరులు అనునిత్యం సైబర్ నేరాలపై అవగాహన పెంచుతున్నా ఆ నేరగాళ్ల ఆటలకు హద్దు లేకుండా పోతుంది. ఆ సైబర్ నేరగాళ్లను వెనకేసుకుని ముందుండి జనాన్ని మోసం చేసేలా రకరకాల జూదాలను యూట్యూబ్ ద్వారా కొందరు ప్రమోటర్స్ ఫార్వర్డ్ చేస్తూ ఆడుదాం అనేలా ఆలోచనలో పడేస్తున్నారు. కేవలం వీరి కారణంగానే ప్రస్తుతం సైబర్ నేరాలు అధికమవుతున్నాయని అత్యంత విశ్వసనీయ సమాచారం. ఇదే విషయంపై **"నేటి దినపత్రిక సూర్య"** ఫిబ్రవరి 7, 2025న గ్యాం(గ్ )బ్లర్! అంటూ ఓ కథనం ప్రచురించాము . అది కూడా జూదాలను, మోసాలను యూట్యూబ్ ద్వారా ప్రమోట్ చేస్తున్న ఓ యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడి ఫోటో పెట్టి మరి ప్రచురించాము. అయితే ఈ కథనంపై జిల్లా పోలీసు అధికారులు కూడా సీరియస్‌గా తీసుకోవడంతో ఆ యూట్యూబ్ ప్రమోటర్ కొన్ని రోజులు


సూర్య
07 Feb 2025 - Page 1
గ్యాం(గ్)బ్లర్స్!


సూర్య
07 Feb 2025 - Page 2
గ్యాం(గ్ )బ్లర్స్!!

అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు, ప్రస్తుతం కూడా కనిపించలేదు. అయితే తగుదునమ్మా అన్నట్లుగా నన్ను ఓ పక్క చూసుకోండి అంటూ ఇతనికి బాస్ అంటూ మరో ఆ యూట్యూబ్ బొచ్చు "బాస్ తెర పైకి వచ్చాడు. ఆయన మాటలు ఏ విధంగా ఉన్నాయంటే ఆ యూట్యూబ్ లో ప్రసారమైన ఆ వీడియో చూసిన ఎవరికైనా ఇలాంటివారిని ఇంకా పోలీస్ శాఖ వదిలేసిందా అన్నట్టుగా ఉంది. ఆయన మాటలు నేరుగా ఆ వీడియోలో ఉన్నవి వింటే మేము బాగా తాగుతాము, మంచి వ్యసనపరులము, అన్ని రకాల అలవాట్లు ఉన్నాయి, డబ్బు చాలా అవసరం కనుకే మా శిష్యుడు తన యూట్యూబ్ ద్వారా గ్యాంబ్లింగ్ సంబంధించినవి ప్రమోట్ చేశాడు అంతే. నేను అయినా అదే పని చేస్తా ఇందులో తప్పు ఏముంది, మా డ్యూటీ నే అది. చేతనైతే పోలీసు వారు ఆ సైబర్ నేరాలను ఎప్పుడైనా నియంత్రించవచ్చు అయితే వారి చేతకాలేదంటూ శిష్యుడైన ఆ బొచ్చుకు ఈ బాస్ వంత పాడడం చూస్తే ఎవరికైనా కోపం రాక తప్పదు ఆ వీడియో అలా ఉంది. ఇప్పటికైనా ప్రజలకు నిత్యం రక్షణగా ఉండే పోలీస్ శాఖ అధికారులు యూట్యూబ్ ద్వారా ఆ ప్రమోటర్స్ ప్రసారాలను మొదట నిలుపుదల చేసి చర్యలు తీసుకుంటే ఆ సైబర్ నేరాలను 100 శాతం కాకున్న 90% నియంత్రించే అవకాశం ఉందని పలువురు నగర ప్రముఖులు కోరుతున్నారు.

## మసీదుల వద్ద రోజు శానిటేషన్ పనులు చేయించండి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని 50వ డివిజన్ పరిధిలో ప్రస్తుతం రంజాన్ మాసం కొనసాగుతున్న నేపథ్యంలో 50వ డివిజన్లో ప్రతిరోజు ఆయా మసీదుల వద్ద ప్రత్యేకంగా శానిటేషన్ పనులను చేయించాలని స్థానిక డివిజన్ కార్పొరేటర్ గురుశేఖర్ బాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం నగరంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. 50వ డివిజన్ పరిధిలో ఉన్న హెచ్ ఎల్ సి కెనాల్ సమీపంలో,, సైఫుల్ల బ్రిడ్జ్ కింద, రెండవ రోడ్డు వద్ద ఉన్న మసీదుల వద్ద ప్రత్యేకంగా ప్రతిరోజు శానిటేషన్ కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. వాటిని పరిశీలించి పూర్తి చేస్తామని అధికారులు తెలియజేశారు.

## ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని పలు రైతు సేవా కేంద్రాలను గుత్తి వ్యవసాయశాఖ ఏడీ వెంకట రాముడు పరిశీలించినట్లు శింగనమల మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు. మండలంలోని కల్లుమడి,తరిమెల రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేశారు.ఎపిఈఆర్ రైతు రిజిస్ట్రేషన్ ప్రాసెస్ ని పరిశీలించారు.అనంతరం తరిమెల గ్రామంలోని భైరవ ఫర్టిలైజర్, నిత్యశ్రీ ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.నిత్య శ్రీ ఆగ్రో ఏజెన్సీ లోని 3,65,309 రూపాయలు విలువ చేసే బయో స్టిములెంట్ లను నిలుపుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఏఓ అన్వేష్ కుమార్, కల్లుమడి, తరిమెల రైతుసేవా కేంద్రాల వ్యవసాయ సిబ్బంది నవీన్, ఆది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వినతి



కదిరి, మేజర్ న్యూస్: రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి అన్ని చెరువులకు నీటిని సరఫరా చేయాలని కోరుతూ సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో తాసిల్దార్ మురళీ కృష్ణకు రైతు సంఘం నాయకులు అందజేశారు. వినతి పత్రంలో పాల రైతులకు గిట్టుబాటు ధర, పశుగ్రాసం సబ్సిడీతో అందించాలని, డ్రిప్పు మరియు స్ప్రింక్లర్ల కు జీఎస్టీ రద్దు చేసి 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలని, వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ ఏపీ రైతు సంఘం నాయకులు సుధాకర్ రెడ్డి, రఫీ, ఉదయ్, ముస్తాక్, సుధాకర్ కోరారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికోసం విరాళం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆశీస్సులతో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం కంచి సముద్రంలో నిర్మిస్తున్న నూతన ఆలయ అభివృద్ధి కొరకు హిందూపురం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రావిళ్ళ లక్ష్మీ నాగరాజు రూ.5లక్షలు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు. అలాగే ఇంకా మా వంతు సహాయ సహకారాలు అందిస్తానని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రావిల్ల లక్ష్మీ నాగరాజు తెలిపారని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి శ్రీరామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

## లేపాక్షి ఆలయ చైర్మన్, పురం మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటరమణ ఆధ్వర్యంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించినందుకు చైర్మన్ రమానంద స్వామికి ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి సత్కారం చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ చైర్మన్ స్వగృహంలో వాల్మీకి సంఘం నాయకుల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ కు, లేపాక్షి ఆలయ చైర్మన్ పరమానందన్ కు ఘనంగా సన్మానించారు.



# సీఎం చంద్రబాబు ఆలోచన తీరు మారాలి

- వైసీపీ వారికి మేలు చేయొద్దు అనడం సరికాదు
- నగర మేయర్ మహమ్మద్ వసీం




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి డైరెక్ట్‌గా కానీ, ఇన్ డైరెక్ట్‌గా కానీ పనులు చేసే పరిస్థితి ఏ స్థాయిలో కూడా రాకూడదు అంటూ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు నాయుడు మాట్లాడటం తగదని ఆయన ఆలోచన తీరు మారాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.నేడు అందుకు భిన్నంగా కూటమి పాలనలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగ పాలన కొనసాగుతోందన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిగారు కులాలు మతాలు పార్టీలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా డిబిటి, నాన్ డీబీటీ ద్వారా రూ.4 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల అకౌంట్ లలో నగదు జమచేసారన్నారు.నేడు అందుకు భిన్నంగా వైసీపీ వారికి మేలు జరగకూడదు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం సరైంది కాదన్నారు. వైసీపీ కుటుంబ సభ్యులు కూడా ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తారని కొందరికి మాత్రమే పథకాలు ఇస్తాననడం ఎంతవరకు సమంజసం అన్నారు. గత ఎనిమిది నెలల నుంచి పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టలేదంటూ అందుకే సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చలేకపోయామన్నారు. ఇటీవల పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టడంతో సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తారని బడ్జెట్ పై ప్రజలు ఆశలు పెట్టుకున్నారని అయితే బడ్జెట్ లో కేటాయింపులు చూసి ప్రజలకు నిరాశ కలిగించిందన్నారు.సూపర్ సిక్స్ తోపాటు 143 హామీలను ఇచ్చి అధికారంలోకి రాగానే ఏ ఒక్క హామీని అమలు చేయకుండా పరిపాలన కొనసాగుతున్న తీరు ప్రజలంతా గమనించాలన్నారు.బడ్జెట్ లో కోతలు చూస్తుంటే వైసీపీ శ్రేణులకు సంక్షేమ పథకాలను దూరం చేసే ప్రయత్నం జరుగుతోందేమో అన్న అనుమానాలు సీఎం చంద్రబాబు నాయుడు మాటలు చూస్తే తెలుస్తుందన్నారు.గతంలో ముఖ్యమంత్రి గా పని చేసిన దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో సీఎంఆర్ఎఫ్ నిధులు ఎక్కువగా టీడీపీ నేత ఎర్రబెల్లి దయాకరరావు పొందారని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో కూడా అన్ని పార్టీల వారికి సంక్షేమ పథకాలు అందించి ఎన్నికల వరకే రాజకీయాలు అన్న రీతిలో వ్యవహరించారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన వ్యాఖ్యలు వెనక్కు తీసుకుని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అన్ని వర్గాలకు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్,కమల్ భూషణ్, వైసీపీ నాయకులు కుళ్లాయి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలకు నిధులు విడుదల చేయాలి



అంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల లో మౌలిక సదుపాయాల మెరుగుకు నిధులు కేటాయించాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో అమరావతి సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సి తిరుపాలు మాట్లాడుతూ జిల్లా సాంఘిక సంక్షేమ హాస్టల్ లోని మౌలిక స వసతులు కల్పించాలని ఖాళీగా ఉన్న వార్డెన్ , నాన్ టీచింగ్ పోస్టును భర్తీ చేయాలన్నారు. పెన్నార్ భవనం వెనుక ఉన్న ఎస్సీ కాలేజీ హాస్టల్ 65 సెంట్లు ఉందని, పూర్తిగా శిథిలంపై మూత పడిందని, పగలగొట్టి నూతన భవన ఏర్పాటు చేసి ఎస్సి ఉన్నత విద్య చదువుకున్న విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.ఆదిమూర్తి నగర్ లోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ నెంబర్ 4 దాదాపు రెండు ఎకరాలలో అనంతపురం నగరంలోని అన్ని సౌకర్యాలతో కలిగి ఉందని, దాదాపు ఎస్సీ విద్యార్థులు 500 మంది చదువుకోడానికి అవకాశం ఉంది కావున ఆ హాస్టలను పగలగొట్టి నూతనంగా నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందారు కుల్లాయప్ప, జిల్లా అధ్యక్షులు లింగమయ్య పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురి మృతి పట్ల ఎమ్మెల్యే దిగ్భ్రాంతి



గార్లదిన్నె మేజర్ న్యూస్ మండల పరిధిలో ని , మర్తాడు గ్రామస్తులు కూడేరు వద్ద జరిగిన ఆటో-కారు ప్రమాదంలో నలుగురి మృతి చాలా బాధాకరమని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ఈ ఘటన చాలా తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, ఆదుకుంటామని చెప్పారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ తరచుగా రోడ్డు ప్రమాదాలు జరగడం, క్షణాల్లో ప్రాణాలు గాల్లో కలిసిపోతుండడం చాలా ఆందోళన కలుగుతుందన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల్లో అతివేగమే కారణమని తెలుస్తుందన్నారు. ఈ విషయం పట్ల ద్విచక్ర వాహనదారుల నుంచి ఆటోలు, ఐచర్ వ్యాన్లు, పెద్ద వాహనాలు, తదితర వాహనాల డ్రైవర్లు ప్రభుత్వం, పోలీసులు పేర్కొన్న సూచనలను పాటించి, ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.

## దర్గాగా రోడ్డు కబ్జా..!

- అధికారుల అలసత్వం..



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అమ్మవారిపేట జగనన్న కాలనీలో నార్పల రోడ్డు సమీపాన దర్గాగా రోడ్డుకు అడ్డంగా కడుతున్న రెవిన్యూ అధికారులు గానీ, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. మండల తాసిల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఉన్న ఇలాంటి ఘటనలపై స్పందించేవారు కరువయ్యారని. ఇలాంటి ఘటనలు యాదేచ్చగా కబ్జాలకు గురవుతున్న రెవిన్యూ అధికారులకు కనిపించదా అని కాలనీ వాసులు చెప్పుకున్నారు. రోడ్డు స్థలాన్ని కబ్జాలు గురి చేస్తుంటే అధికారుల నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించిన తీరు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

## గ్రామ సచివాలయాలు తనిఖీ

తలుపుల, మేజర్ న్యూస్: మండలంలోని ఉదములకుర్తి, కుర్లి గ్రామ సచివాలయం ను సోమవారం ఎంపీడీవో రామా నాయక్ తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా సచివాలయంలోని హాజరు పట్టిక రికార్డ్ లతోపాటు సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. అలాగే పి ఫోర్, డబ్ల్యూ ఎఫ్ హెచ్ మిస్సింగ్ సిటిజన్స్ సర్వే సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు అందిస్తున్న సేవలను ఎంపీడీవో ఆరా తీశారు.



# సకాలంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

**- ఆర్డీవో మహేష్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ సకాలంలో నిత్యావసర సరుకులను తప్పనిసరిగా పంపిణీ చేయాలని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆర్డిఓ కార్యాలయంలో అర్బన్, రూరల్ కు సంబంధించిన ఎండియు ఆపరేటర్స్, ఎఫ్.పి షాప్ డీలర్ తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజలు అభిప్రాయాలు తెలియజేస్తారని, ఇందులో ముఖ్యంగా రేషన్ యొక్క నాణ్యత, సమయపాలన, ఎండియు వెహికల్ ద్వారా పంపిణీ, ఇంటి వద్దనే రేషన్ విక్రయ వసూలు, తదితర అంశాలు ఉంటాయని తెలిపారు. కావున డీలర్లు అందరూ గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. తదుపరి రేషన్ షాప్ డీలర్లు వారి వారి సమస్యలను వివరించగా, విచారణ చేపట్టి న్యాయం చేకూర్చుతామని తెలిపారు, ప్రభుత్వం రేషన్ డీలర్లకు



ఎప్పుడూ కూడా అండగా ఉంటుందని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నటరాజ్, సి ఎస్ డి టి సురేంద్ర, రేషన్ డీలర్లు, ఏం డి యు ఆపరేటర్లు పాల్గొన్నారు.

# కోటి మందికి చికిత్సలు.. లక్ష మందికి కంటి ఆపరేషన్లే లక్ష్యం

**-ఉచిత విద్య అందిచడమే ధ్యేయం - పీస్ వెల్ఫేర్ సొసైటీ**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** కోటీ మంది ప్రజలకు కంటి చికిత్సలు చేసి, లక్ష మందికి కంటి చూపు ఇవ్వడమే తమ ఫేస్ వెల్ఫర్ సొసైటీ లక్ష్యం అన్నారు కంటి వైద్యులు ఆప్తోమెట్రిస్ట్ శ్రవంతి. శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం పుట్టపర్తికి చెందిన పీస్ వెల్ఫేర్ సోసైటీ సహకారంతో, ఉచిత మెగా ఐ కేర్ క్యాంప్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు, గ్రామస్థులకు, మహిళకు, వృద్ధులకు ఇలా దాదాపు 252 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఆప్తోమెట్రిస్ట్ శ్రవంతి మాట్లాడుతు 2005 లో పీస్ వెల్ఫేర్ సోసైటీని బొగ్గు సురేష్ స్థాపించారని, ఆనాటి నుండి నేటి వరకు 2000 ఉచిత మేగా కంటీ వైద్య శిబిరాలు నిర్వహించి ఇప్పటీ వరకు 9 లక్షల 96 వేల 500 మందికి కంటీ పరీక్షలు చేయించమన్నారు. నేడు సోమందేపల్లిలో బిగ్ టీవీ ఆధ్వర్యంలో పీస్ వెల్ఫేర్ సోసైటీ సహకారంతో నిర్వహించిన ఐ కేర్ క్యాంపులో 80మంది విద్యార్థులకు, 172 మంది గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు చేసామని, ఇందులో 47 మందిక కంటీ సమస్య గుర్థించీ వారికి ఉచితంగ మందులు పంపిణీ చేసామని, 18 మందికి పుట్టపర్తిలోని అల్ట్రా విజన్ ఐ కేర్ ఆసుపత్రికి రెఫర్ చేసామన్నారు , ఇందులో భాగంగా ఐ టెక్నీషియన్స్ సాయిమోహన్, సుధాకర్ మాట్లాడుతు మేము నిర్వహించిన 2000 ఐ కేర్ క్యాంపుల్లో మాకు ఎన్నో అనుభవాలు ఎదురయ్యాయని, కోటి మందికి కంటి పరీక్షలు, లక్ష మందికీ కంటి ఆపరేషన్లు, ఇంటర్ చదివే విద్యార్థులకు ఉచిత విద్య అందిచడమే ధ్యేయంగ బోగ్గు సురేష్ ముందుకెళ్తున్నారని




ఆయనను కొనియాడారు. అదేవిధంగా ఏపీటీఎఫ్ స్టేట్ టీచర్స్ కౌన్సలర్ జవాజీ నాగరాజు మాట్లాడుతు ఈ మెగా ఉచిత ఐ కేర్ క్యాంప్ నిర్వహించినందుకు పుట్టపర్తి పీస్ వెల్ఫేర్ సోసైటీ వారికి,బోగ్గు సురేష్ కు అలాగె సమాజ సేవలో ముందుండి నేడు మా పాఠశాలలో ఐ క్యాంప్ నిర్వహణలో భాగమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులు, ఏపిటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాయుల కౌన్సలర్ జవ్వాజి నాగరాజు, ఈ ఐ కేర్ ఉచిత క్యాంప్ లో పీస్ వెల్ఫేర్ సోసైటీ సిబ్బంది మౌనికా, అచ్యూతా, స్పందనా, యాస్మిన్ అధికార ప్రతినిధి, ఏపీ న్యూస్ రిపోర్టర్ సంగప్పగారి శ్రీనివాసులు, పెనుకోండ నియోజకవర్గ బిగ్ టీవీ రిపోర్టర్ బాబాఫక్రోద్దీన్, ఎంపిపి పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఇతర ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీలు పాల్గోన్నారు.

## సిద్ధయ్యగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని

# పరిశీలించిన టిటిడి ఇంజనీరింగ్ అధికారులు

**-ఆలయ నిర్మాణానికి టీటీడీ తో చర్చించి, న్యాయం చేకూర్చుతాం**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సిద్దయ్య గుట్టలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని టీటీడీ ఇంజనీరింగ్ ఎస్ఈ మనోహర్, జేఈ దివాకర్ పరిశీలించారు. గత కొన్ని నెలల కిందట ఆలయ కమిటీ చైర్మన్ సంకారపు జయశ్రీ, సభ్యులు కలిసి టీటీడీ బిఆర్ నాయుడుకు ఆలయ నిర్మాణమునకు సహకరించాలన్న దరఖాస్తులు అందజేయడం జరిగింది. ఈ నేపథ్యంలో తిరుమల తిరుపతి నుంచి వచ్చిన ఇంజనీరింగ్ అధికారులు కు జయశ్రీ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణపు పనులను వివరించుతూ ఆలయాన్ని పరిశీలింప చేశారు. ఆలయ కట్టడ నిర్మాణం పట్ల టిటిడి అధికారులు సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం చైర్మన్ సంకారపు జయ శ్రీ మాట్లాడుతూ తాము ఇచ్చిన వినతి మేరకు టీటీడీ అధికారులు రావడం శుభ పరిమాణం అని, టీటీడీ అనుగ్రహంతో నిర్మాణం చేపట్టుటకు ఒక సంకేతం రావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. కంటూర్ మ్యాప్ ద్వారా గుడి స్థల వివరాలను అధికారులకు తెలపడం జరిగిందన్నారు. టీటీడీ ద్వారా మెయిన్ రోడ్డు దగ్గర ఆర్చ్, టీటీడీ కళ్యాణమండపం, ఉంజల సేవ అవసరమని తెలపడం జరిగిందని తెలిపారు. ఆలయ కమిటీ దాతల సహకారంతో గుడి నిర్మాణం జరుగుతోందని, పట్టణ ప్రజలు, భక్తాదులు, దాతలు గుడి నిర్మాణములో భాగస్వాములు ఐ సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఇంకను ఐదు లేదా ఆరు కోట్లతో గుడి నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని, 2026 సంవత్సరం నాటికి పూర్తిచేసే ప్రయత్నంలో నిమగ్నం కావడం జరిగిందని తెలిపారు. ఈ ఆలయం దాదాపు 500సంవత్సరాల కిందట అతి పురాతనమైన ఆలయము అయినందున నూతన నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. టీటీడీ ద్వారా ఇప్పుడు వచ్చిన ఇంజనీరింగ్ అధికారుల యొక్క ప్రతిపాదనలతో మాకు తప్పక సహాయం అందుతుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరేందర్ రెడ్డి, గంగిరెడ్డి, టైలర్ కృష్ణ, శ్రీనివాసరెడ్డి, పుట్లూరు నరసింహులు, జూజారు ప్రకాష్, అవినాష్, కలవల మురళీధర్, డిజైనర్ తపతి నాగరాజు, ఓవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## రామగిరిలో ఎన్సీడీ సర్వే..



**రామగిరి మేజర్ న్యూస్:** నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ సర్వే రామగిరి లోని మండల కేంద్రంలో ఏఎన్ఎం నాగేంద్రమ్మ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ అయినా బిపి, మధుమేహం, క్యాన్సర్ వంటి రోగాల గూర్చి సర్వేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు గంగరత్న ముత్యాలమ్మ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు అన్నదానం చేయనున్న ముస్లింలు

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సమాజ సేవ చేయడానికి ముస్లిం సోదరులు ముందుకోచ్చారు. సోమందేపల్లిలోని జామీయా మసీదు ముస్లిం సోదరులు సోమవారం ప్రభుత్వ ఆసూపత్రిలో వైద్యులు ఓంకార్ తో కలిసారు. ఈ సందర్భంగా మేస్త్రీ చాంద్ బాషా, మేస్త్రీ, జామీయ మసీదు కార్యదర్శీ అక్రం, అన్సర్, నూరూ వైద్యులు ఓంకార్ తో చర్చించారు. రంజాన్ మాసంను పురస్కరించుకుని ఈ నెల 18 న మంగళవారం నుండి ప్రతి నెల గర్భిణిలకు అన్నదానం చేస్తామని, సంవత్సరం పాటు ఈ అన్నదానం ఉంటుదని ఓంకార్ తో తెలిపారు.



## విద్యార్థులకు అట్టలు, పెన్నులు పంపిణీ

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని మండ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సరస్వతి పూజ కార్యక్రమం సందర్భంగా మండ్లి పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ , ఆయన మిత్రుడు మంజు ఇద్దరు కలిసి 10వ తరగతి విద్యార్థ్యలకు పరీక్ష కి కావలిసిన అట్టలు, పెన్నులు అందాచేశారు. అలాగే వారు మాట్లాడుతూ సరస్వతి మాత ఆసిస్సులు ఉండాలని, పరీక్ష బాగా రాయాలని కోరుకుంటూ మండలంలో పాఠశాలను ఫలితాలు విషయంలో ప్రథమ స్థానంలో ఉంచాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.



## యాదవ వీధిలో మసీదుకు నూతన కమిటీ ఏర్పాటు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని యాదవ వీధిలో గల నూతనంగా నిర్మించబడిన మస్జీద్-ఏ-కాశీం మసీదుకు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీలో ముత్వాలిగా అగ్రహారం ఫక్రుద్దీన్, కార్యదర్శిగా మహబూబ్ బాషా, సహకార దర్శిగా ఫక్రుద్దీన్, సభ్యులుగా ముజీబ్, మహమ్మద్ జాఫర్, ఇర్షాద్, సిద్ధిక్, మైనుద్దీన్, ఖాదర్ బాషా , ఇర్ఫాన్, మేడాపురం జిలాన్, ఫిరోజ్, అమానుల్లా, బ్యాటరీ జమీర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ మసీదు అభివృద్ధికి తమ సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తామని తెలిపారు.





## విద్యార్థులకు అట్టలు, పెన్నులు వితరణ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదివే 410 మంది పదో తరగతి విద్యార్థులకు హెల్పింగ్ హాండ్స్ తలబా ఆధ్వర్యంలో సోమవారం అట్టలు, పెన్నులు, ఎరేజర్, మెండర్ లు, పరీక్షలకు ఉపయోగపడే తదితర వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు హెల్పింగ్ హాండ్స్ తలబా సభ్యు డు ఆరిఫ్ తెలిపారు. ఇవాళ తంగేడు కుంట గౌనిపల్లి పాఠశాలల్లో చదివే 102 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్షల కు ఉపయోగపడే వస్తువులను పంపిణీ చేసినట్లు తెలిపారు. హెల్పింగ్ హాండ్స్ తలబా సభ్యులంతా కలిసి దాదాపుగా 30 వేల రూపాయలు వెచ్చించి విద్యార్థులకు పరీక్ష వస్తువులను పంపిణీ చేసినట్టు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో హెల్పింగ్ హాండ్స్ తలబా సభ్యులు ఫయాజ్, ముస్తాఖ్, వసీం, ఇద్రీస్, ఇస్మాయిల్, ఇమ్రాన్, సయ్యద్, ఇమామ్ భాష పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవంపై ర్యాలీ



తలుపుల, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలను పురస్కరించుకొని జీవనజ్యోతి మండల సమాఖ్య నందు బాల్య వివాహాల నిర్మూలన పై ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కదిరి ప్రాజెక్టు సిడిపిఓ రాధిక, మత పెద్దలతో సమావేశం నిర్వహించి బాల్య వివాహాలు అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. సంతకాల సేకరణ చేశారు. కస్తూర్బా గురుకుల విద్యాలయం విద్యా ర్థులు, అంగన్వాడి కార్యకర్తలు కలిసి పురవీధుల్లో తిరుగు తూ బాల్య వివాహాలను అరికట్టాలని నినాదాలు చేసుకుంటూ కుమ్మరపేట, మెయిన్ బజార్ మీదుగా స్థానిక బస్టాండ్ కు ర్యాలీగా చేరుకొని అనంతరం స్థానిక మూడు రోడ్ల కూడలి నందు చేరుకొని మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రెడ్డిశేఖర్,ఎంపీడీవో రమా నాయక్, మండల విద్యాధికారి వెంకట రాముడు, ఐసిడిఎస్ సూపర్వైజర్ నిహారిక,దీప ప్రభుత్వ వైద్యులు అల్తాఫ్, ఏఎస్ఐ కృష్ణారెడ్డి,వెలుగు ఏపీఎం బాబ్జి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## రూ.లక్ష విరాళం అందజేసిన డాక్టర్ బత్తల హరిప్రసాద్



కదిరి, మేజర్ న్యూస్: కదిరి పట్టణ సమీపంలోని గట్ల వద్ద బంజారాహిల్స్ నందు నూతనంగా నిర్మిస్తున్న మారెమ్మ ఆలయం , సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయం నిర్మాణం కోసం సోమవారం కమిటీ సభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరి ప్రసాద్ చేయూతని వ్వాలని కోరారు. స్పందించిన డాక్టర్ బత్తల హరి ప్రసాద్ రూ.లక్ష రూపాయల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నే ఆయనకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కృష్ణా నాయక్ సర్పంచ్ రవి నాయక్, ఎల్ఐసి విరే నాయక్, శ్రీనివాసుల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా వారోత్సవాలపై ర్యాలీ



కదిరి, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా వారోత్సవాలలో భాగంగా సోమవారం కదిరి ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ల గ్రామంలో అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ లో అంగన్వాడి కార్యకర్తలు, చిన్నారులతో కలిసి వీధిలో ర్యాలీ నిర్వహించి.. బాల్య వివాహాలు 3 అవగాహన కల్పించారు. యువతులకు వచ్చేవరకు వివాహం చేయకూడదు. తద్వారా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామస్తులకు వివరించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవంపై ర్యాలీ



అగళి మేజర్ న్యూస్ : అగళి మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమన్ని పురస్కరించుకొని వారం రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలపై స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు విద్యార్థులచే ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు పాఠశాల విద్యార్థులు పురవీధుల గుండా ర్యాలీగా వెళ్లి బస్టాండ్ వద్దకు చేరుకొని మానవహారం గా ఏర్పాటై మహిళల ఐక్యత వర్ధిల్లాలని అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ లీలావతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వరదరాజులు ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర

**- అందరి సహాయ సహకారాలతో ఉత్సవాలు విజయవంతం - అధికారులకు ఘన సత్కారం**

**- ఆత్మీయ అభినందన సభలో ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్**





లేపాక్షి,మేజర్ న్యూస్: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి శ్రీ దుర్గాదేవి వీరభద్ర పాపనేశ్వరస్వాముల శివరాత్రి బ్రహ్మ రథోత్సవం విజయ వంతం కావడానికి ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చొరవ చూపి సహాయ సహకారాలు అందించి ఉత్సవాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారని ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం దేవాలయంలోని నాట్య మండపంలో ప్రభుత్వ అధికారుల ఆత్మీయ అభినందన సభ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట దేవాలయంలో అధికారులు అందరితో కలిసి శ్రీ దుర్గాదేవి వీరభద్ర పాపనేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. ఆశీర్వాద మండపంలో అధి కారులకు ఆలయ అర్చకులు ఆశీర్వాదం చేశారు. అనంతరం చైర్మన్ శాఖల వారీగా పూలమాలలు సెలవులు తోపాటు బ్రహ్మోత్సవాలు జ్ఞాపికను అందజేశారు. అనంతరం చైర్మన్ కు డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాది శివరాత్రి ఉత్సవాలను తోపాటు దసరా ఉత్సవాలు దేవాలయం లో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని భవిష్యత్తులో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ప్రతి దేవాలయ కార్యక్రమానికి అధికారులు ఇదే విధంగా సలహాలు సూచనలతో పాటు తమ బాధ్యత లను నిర్వహించాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన చైర్మన్ రమ నందన్ ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి నరసింహ మూర్తి, సీఐ ఆంజనేయులు, రూరల్ సీఐ జనార్ధన్, సిఐ కరీం, ఎస్ఐ మునీర్ అహ్మద్, నరేంద్ర , ఎంఈఓ నాగరాజు నాయక్, వ్యవసాయ అధికారి శ్రీలత, డిప్యూటీ తహసీల్దార్ కుమార్ రెడ్డి స్వామి, విద్యుత్ శాఖ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నరసింహమూర్తి, టూరిజం మేనేజర్ లక్ష్మణరావు, కేంద్ర పురావస్తు శాఖ అధికారి రాము, వివిధ శాఖల సిబ్బంది దేవాదాయ శాఖ సిబ్బంది సహాయ సహకారాలు అందించిన రమా నందన్ మిత్ర మండలి సభ్యులు పేర్కొ న్నారు.

## రైతులతో చర్చ



తాడిమర్రి ,మేజర్ న్యూస్ బీ తాడిమర్రి మండలంలోని శివంపల్లి, దాడి తోట గ్రామాలలో సోమవారం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ గుంటూరు ముని రెడ్డి బొప్పాయి మునగ అరటి తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని శివంపల్లి దాడి తోట గ్రామాలలో బొప్పాయి మునగ అరటి తోటలు ఎక్కువ మంది రైతులు సాగు చేస్తున్నారని ఇందులో ఎన్ని ఎకరాలలో సాగు చేస్తున్నారు. ఎటువంటి రోగ నిరోధక పురుగు మందులు వాడుతున్నారు. పంట దిగుబడి కి తీసుకోవాల్సిన చర్యలు అదేవిధంగా దిగుబడి సాధించిన తర్వాత వాటిని ఏ విధంగా మార్కెట్ చేసుకోవాలి. రైతు ఎటువంటి ఇబ్బంది లేకుండా తను పండించిన పంటలను ఏ విధంగా మార్కెట్ చేసుకోవాలి. తదితర అంశాలపై ఆయన రైతులతో చర్చించి వాళ్లు సూచనలు సలహాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శివంపల్లిలోని రైతు సుదర్శన రెడ్డి తోటను పరిశీలించి తోట చాలా బాగా ఉందని ఏమేమి పురుగు మందులు మీరు వాడుతున్నారు. ఇంకా ఎలాంటి మందులు వాడితే పంటను మనము ఎక్కువ దిగుబడి సాధించవచ్చు తదితర అంశాలు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన సహాయకులు రామాంజనేయులు రైతులు పాల్గొన్నారు.

## రైతులకు జొన్నలు పంపిణీ



అగళి మేజర్ న్యూస్:మండల కేంద్రం లోని పశువైద్యశాల వద్ద సోమవారం మండల జెడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో రైతులకు పశుపోషణకు ప్రత్యామ్నాయ పంటగా నాటుకోవడానికి జొన్న విత్తనాలు పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో పంపిణీ చేయడం జరుగుతోందని అన్నారు. ప్రతి రైతు విత్తనాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పశు వైద్యశాలలో తమ పేర్లను రిజిస్టర్ చేసుకున్న రైతులందరికీ జొన్నలను టిడిపి నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశువైద్యశాల సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ శివకుమార్, జడ్పిటిసి ఉమేష్ రాజగోపాల్, కమ్మరి శివన్న, కరియన్న నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాన్ని సందర్శించిన ఏపీజీఈఏ రాష్ట్ర అధ్యక్షులు



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి వీరభద్రాలయాన్ని సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సూర్య నారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయం లోని దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాదాయ,ఆలయ సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భాస్కర్ సభ్యులు శివరాజ్, ప్రహ్లాద్ రెడ్డి, రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన



గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండలంలోని మల్లమీదపల్లి గ్రామం నందు సోమవారం ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడి సిబ్బంది ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల వలన సంభవించు దుష్పరిమాణాలు, వచ్చే ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు ,సచివాలయ సిబ్బంది , అంగన్వాడి సిబ్బంది లక్ష్మీదేవి, కమలమ్మ, సుకన్య ,కళావతి, శోభ, తదితరులు పాల్గొన్నారు.

## సీఐను కలిసిన ఎంపీడీఓ భాస్కర్

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల సీఐ కౌలుట్లయని సోమవారం శింగనమల మండల ఎంపీడీఓ భాస్కర్ రాయల్ గౌరవ ప్రదంగా కలవడం జరిగింది. శింగనమల మండల అభివృద్ధికి పోలీస్ శాఖ వారి సహకరించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీఓ,సీఐకి తెలియజేయడం జరిగింది.



# శబ్దాల నుంచి చెవులను రక్షించుకోవాలి..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** చెవులను శబ్దాలు నుండి రక్షించుకోవాలని, చెవికి సంబంధించిన అనారోగ్య సమస్యలకు వెంటనే చికిత్స చేయించుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ చేతన్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఫైరోజా బేగం లు పుట్టపర్తి లోని ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గణేష్ కూడలి వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెవులను శబ్దాల నుండి రక్షించుకోవాలని చెవికి సంబంధించిన అనారోగ్య సమస్యలకు వెంటనే చికిత్స తీసుకోవాలని చెప్పారు. అనంతరం జిల్లా వైద్యాధికారి




మాట్లాడుతూ పిల్లలు, వృద్ధులు వినికిడి లోపాలకు గురవుతుంటారని, శబ్దాలు పెద్దగా వినడం వల్ల వినికిడి సమస్యలు తలెత్తుతాయన్నారు. అలా వినికిడి లోపాలు ఉంటే కాక్లియర్ ఇంప్లాంట్ లాంటి ఆధునిక శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయని వీటిని అందరూ వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా పిల్లల్లో వినికిడి లోపాలను త్వరగా గుర్తించి చికిత్స తీసుకోవాలని తెలిపారు.స్విమ్మింగ్ కు వెళ్ళినప్పుడు చెవులను కప్పుకోవాలని తెలియజేశారు. అనంతరం ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి నుండి గణేష్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్కే ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నివేదిత,జిల్లా టీవీ-క్షయ వ్యాధి అధికారి డాక్టర్ తిప్పయ్య, డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ సునీల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలి

## - క్షేత్రస్థాయిలో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని, ఇందుకు క్షేత్రస్థాయిలో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. సోమ వారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం లో ప్రకృతి వ్యవసాయంలో ఖరీఫ్ యాక్షన్ ప్రణాళికపై జిల్లా స్థాయి వర్క్ షాపు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసే వారు ఆర్థికంగా, సామాజికంగా బాగుపడాలన్నారు. ప్రైమరీ సెక్టర్ లో రాష్ట్ర, దేశ స్థాయిలో జిల్లా పేరుపొందిందని, ఈ సెక్టార్లో ఉత్తమమైన అధికారులు ఉన్నారని, ఇందుకు చాలా సంతోషంగా ఉందని, మంచి అధికారుల నాయకత్వం లో ముందుకు వెళ్తున్నామన్నారు. మండలాల్లో



వ్యవసాయ, ఉద్యాన అధికారులు ఉండడం శుభసూచకమని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.
సచివాలయ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో వచ్చే కొత్తరకాల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో ఖరీఫ్ యాక్షన్ ప్రణాళిక బాగుందని, ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. ఉరవకొండ మండలంలో మూడు గ్రామాల్లో, గుత్తి మండలంలో మూడు గ్రామాల్లో ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్లను ఏర్పాటు చేయడం జరుగుతోందని, రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మీ నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ డిడి నరసింహారావు, డిఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా సిరికల్చర్ డిడి, డిఆర్డిఎ ఏపీఎంలు, ఏరియా కోఆర్డినేటర్లు, వ్యవసాయ, ఉద్యాన, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నాగలింగేశ్వరస్వామి రథోత్సవం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని నాగలాపురం గ్రామ శివారులో నాగలింగేశ్వర స్వామి రథోత్సవం భక్త జన సందోహం నడుమ సోమవారం వైభవంగా నిర్వహించారు. ఏటా శివరాత్రి అమావాస్య మూడో రోజు రథోత్సవం నిర్వహించడం అనవాహితిగ వస్తుంది. స్వామివారికి ఉదయమే ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మూలవిరాట్ ను ప్రత్యేకంగా అలంకరించి రథోత్సవం లో కొలువు తీర్చారు. చెర్లోపల్లి, నాగలాపురం, తిమ్మాలాపురం, కర్ణాటక లోనే పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామ్మోహన్, పోలీసులు గంగన్న, కృష్ణారెడ్డి,మల్లికార్జున, రంగారెడ్డి, మోహన్ కృష్ణ, రామాంజి,తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన పరిష్కారం చూపా

## - ఎస్పీ పి.జగదీష్



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" లో జిల్లా ఎస్పీ పి.జగదీష్ 72 పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలమూలల నుండీ ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల గొడవలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషాలు పాల్గొని పిటీషన్లు చూశారు.

# హిందూపురంలో దొంగ బంగారం కలకలం

## - పలు షాపులపై దాడులు నిర్వహించిన కర్ణాటక పోలీసులు

హిందూపురం మేజర్ న్యూస్:- పట్టణంలోని బంగారు దుకాణాలపై కర్ణాటక పోలీసులు సోదాలు కలకలం రేపింది. కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గ లో దొంగలించిన బంగారం హిందూపురం పట్టణంలో రెండు షాపులలో విక్రయాలు జరిగినట్లు గుర్తించారు. కర్ణాటక పోలీసుల రాకను గుర్తించిన హిందూపురం బంగారు షాపుల వ్యాపారులు దుకాణాలకు తాళాలు వేసి పరుగులు పెట్టారు. దొంగ బంగారం విక్రాలు జరిపిన రెండు దుకాణాలపై పోలీసులు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. దొంగలించ బడిన బంగారు ఆభరణాలు, దొంగసొత్తు విక్రయాలు, నకిలీ బంగారు ఆభరణాల విక్రయాలు, పన్ను ఎగవేత వంటి నేరాలను అరికట్టడానికి కర్ణాటక




పోలీసులు ఈ తనిఖీలు నిర్వహించారు. హిందూపురం పట్టణంలోని షరాఫ్ బజార్ లో ఉన్న కొన్ని దుకాణాలలో కర్ణాటక పోలీసులు స్థానిక పోలీసుల సహకారంతో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు దొంగ బంగారు కొన్నారన్న ఆరోపణలతో నిర్వహించారు. ఏది ఏమైనా అప్పటికే హిందూపురం పట్టణంలో దొంగ బంగారం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని బయట రాష్ట్రాల నుంచి వచ్చి పోలీసులు సోదరులు నిర్వహించడం ద్వారా బహిర్గతం అవుతుంది. దీనిని అరికట్టాల్సిన వారు నిమ్మకు నీరత్తి నట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసం.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి




# పిటీషన్లపై చట్ట పరిధిలో న్యాయం చేయండి: ఎస్పీ వి.రత్న

## - జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 44 పిటీషన్లు

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషన్ల పై వాస్తవాలను విచారించి చట్టపరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (%ూ+=ూ%) కార్యక్రమాన్ని ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ నేతృత్వంలో చేపట్టారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 44 పిటీషన్లు వచ్చాయి. వృద్ధులు వికలాంగులు నడవలేని వారి వద్దకు ఎస్పీ స్వయంగా వెళ్లి అర్జీలను పరిశీలించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, ఆన్లైన్ మోసాలు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు , మహిళా పి ఎస్, డి ఎస్ పి ఆదినారాయణ, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి..

-రైతు సంఘం నాయకులు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్** :తీవ్ర వర్షాభావ పరిస్థి తి కారణంగా నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోకపోగా, ప్రభుత్వం చేపడుతున్న రైతాంగ వ్యతిరేక విధానాల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వారి సమస్యల శాశ్వత పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు సోమవారం తహసిల్దార్ నారాయణ స్వామికి వినతిపత్రం అందజేశారు. రైతులకు గిట్టుబాటు ధర, బీమా సౌకర్యం కల్పించాలని, హంద్రీనీవా కాలువ నవీకరించి అన్ని చెరువులకు నీరు అందించాలని, గ్రీన్ ఎనర్జీ కారిడార్ పేరిట సేకరిస్తున్న రైతుల భూములను నిలుపుదల చేయాలని, సెజ్ పేరిట సేకరించి పరిశ్రమలు ఏర్పాటు చేయని ప్రాంతాల్లో ఆ భూములను తిరిగి రైతులకు అందివ్వాలని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు విరమించుకోవాలని వారు వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్, రైతు సంఘం అధ్యక్షులు పోతులయ్య, ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి సొంత స్థలం ఇస్తా

-త్వరితగతిన నిర్మాణ పనులకు సహకరించండి
- జిల్లా కలెక్టర్ కు చిన్నంపల్లి సర్పంచ్ ఎం. శివశంకర్ విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : అనంతపురం రూరల్ మండలం చిన్నంపల్లి పంచాయతీ లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి తన సొంత స్థలం ఇస్తానని... ట్యాంక్ నిర్మాణానికి అధికారులు సహకరించేలా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ కు సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్టిఓ తిప్పే నాయక్ కు చిన్నంపల్లి సర్పంచ్ ఎం. శివశంకర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నంపల్లి పంచాయతీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, గతంలో సజ్జల కాలువ, చిన్నంపల్లి గ్రామాలకు రెండు ఓవర్ హెడ్ ట్యాంకులు మంజూరు చేశారని, గతంలో భూమి పూజ కూడా చేశారని, అయితే రెవెన్యూ అధికారులు స్థలం కేటాయింపు చేయకపోవడంతో నిర్మాణం జరగలేదన్నారు. అయితే తన సొంత స్థలం ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి ఉచితంగా విరాళంగా ఇస్తానని, ఇందులో తనకే ఇలాంటి అభ్యంతరం లేదని, అయితే పంచాయతీ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడానికి తను ప్రాధాన్యత ఇస్తానని, తమరు స్పందించి ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణాలకు ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తి చేయడానికి సంబంధిత రెవెన్యూ అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను సర్పంచ్ శివశంకర్ కోరారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడాలి

- కలెక్టరేట్ ఎదుట ధర్నాలోజిల్లా ప్రధాన కార్యదర్శి జే.రాజా రెడ్డి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్**: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్య పరిష్కారంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జే రాజారెడ్డి డిమాండ్ చేశారు.ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం అనంతపురం కలెక్టరేట్ కార్యాలయం దగ్గర సుమారు రెండు గంటలపాటు ఎండను లెక్క చేయకుండా ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జె రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మున్సిపల్ కార్మికుల సమస్యలు అధికారులకు వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హామీ ఇచ్చారన్నారు. కార్మికులకు ఏమాత్రం బడ్జెట్ కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, చంద్రబాబు నాయుడుకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే గతంలో సమ్మె చేస్తుంటే కార్మికుల టెంటు దగ్గరకు వచ్చి అధికారులకు వచ్చిన వెంటనే మీ సమస్యలు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్కూల్ స్వీపర్ వాచ్మెన్ లకు రూ. 4000 వేతనం ఇస్తున్నారని, 5 నెలలుగా పెండింగ్ పెట్టారు, జీతాలు ఇవ్వకుంటే ఏవిధంగా పని చేస్తారని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వం దిగివచ్చి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వాలని లేని పక్షంలో 11వ తేదీన పెద్ద ఎత్తున కార్మికులందరూ కలుపుకొని ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ రాజేష్ గౌడ్, ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి వి కృష్ణుడు, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి చిరంజీవి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నరసయ్య, కోశాధికారి వేణుగోపాల్, జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించాలి

- వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ సీఎం చంద్రబాబు నాయుడు క్షమాపణ చెప్పాలని వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ వాళ్లకు ప్రభుత్వపరంగా ఏదైనా సహాయం ఉపకారం చేస్తే పాముకు పాలు పోసినట్లేనని, సీఎం హోదాలో ఉండి మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజల పట్ల ఎటువంటి పక్షపాతం లేకుండా రాగద్వేషాలకు తావు లేకుండా అందరికీ సమానంగా న్యాయం చేస్తానని ప్రమాణం చేసిన చంద్రబాబు ఇప్పుడు వైసీపీ కార్యకర్తలపై ఈ విధంగా ఎందుకు వివక్ష చూపుతున్నారని వారు ప్రశ్నించారు. భారత రాజ్యాంగం పట్ల నిజంగా సీఎం చంద్రబాబు నాయుడు గౌరవం ఉన్నట్లయితే, ప్రజలందరినీ సమానంగా చూసి సంక్షేమ పథకాలు కూడా అమలు చేయాలని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోను ఒక భగవద్గీత, ఖురాన్, బైబిల్ లాగా భావించి అన్ని సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అర్హత ఉంటే చాలు సంక్షేమ పథకాలు అందించారు. నాలుగో సారి ముఖ్యమంత్రిగా పని చేస్తున్న చంద్రబాబు నాయుడు ఈ విధంగా మాట్లాడడంతో భారత రాష్ట్రపతి సుమోటాగా భావించి విచారణ చేపట్టాలన్నారు.

# ఆశా వర్కర్ల ధర్నాపై డి ఎం హెచ్ ఓ కు వినతి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** :ఆశ వర్కర్ల సమస్యలపై మార్చి 6న విజయవాడలో తలపెట్టిన ధర్నా కార్యక్రమం పై శ్రీ సత్య సాయి జిల్లా డిఎంహెచ్వో ఫిరోజా బేగం కు తన కార్యాలయంలో సిఐటియు జిల్లా కమిటీ ,ఆశ వర్కర్ల సంఘం నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆశ వర్కర్ల న్యాయమైన కోర్కెల సాధన కొరకు ఈ నెల 6న చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టి అక్కడ ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా సమ్మె నోటీసు నంద చేశారు. ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ ని ఆశాగా గుర్తించాలని, ఏఎన్ఎం గా శిక్షణ పూర్తి చేసిన వారికి పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆశలకు దశలవారీగా ఏఎన్ఎంలను శిక్షణ ఇవ్వాలని డిమాండ్లతో ధర్నాకు వెళుతున్నట్లు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఈఎస్ వెంకటేష్, సాంబయ్య, ఆఫీస్ సిబ్బంది వెంకటేష్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సౌభాగ్య, నాయకులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకుల నిరసన



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్** : సోలార్ వద్దు.. సాగు భూమి ముద్దు అంటూ సిపిఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం తహసిల్దార్ దేవేంద్ర నాయక్ కు సోలార్ వద్దు అంటూ సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రైతులు తెలిపిన వివరాల మేరకు తాత ముత్తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూమి ఎటువంటి ఆధారాలు లేకుండా ఉన్నాయి కాబట్టి ప్రభుత్వం మొదట పట్టాలు పంపిణీ చేసి తర్వాత సోలార్ కోసం భూముల సేకరణ చేస్తే బాగుండు అనే అభిప్రాయం తెలిపారు చాలావరకు భూములలో బోరు బావులు మామిడి తోటలు, నిమ్మ చెట్లు ఉన్నాయని తెలిపారు.గతంలో ఎన్.పి కుంట, కొత్తపల్లి, పెడబల్లి గ్రామాల్లో సోలార్ హబ్ కోసం సుమారు7 వేల ఎకరాలు సేకరిస్తే అక్కడి ఆవులు , గేదెలు, మేకలు, గొర్రెలు ఇతర సన్నజీవాలు మేత కోసం అరణ్య యాతన అనుభవిస్తున్నాయి. ఇది చూడలేని చాలామంది రైతులు వీటినే నమ్ముకున్న రైతులు వాటిని అమ్ముకుని రోడ్డున పడ్డారు. ఎలాగైనా భూమి ఉన్న ప్రతి రైతు కు న్యాయం జరిగేలా చూడాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పలు విద్య పోటీలలో కూడా పాల్గొనాలి

- ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** : విద్యార్థులు అందరూ కూడా చదువుతోపాటు పలు విద్యలకు సంబంధించిన పోటీలలో పాల్గొనాలని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా బి గోపాల్ నాయక్ అధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన సంఘసేవకురాలు డా మారు సేవలకు గుర్తుగా రక్తదానం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నేత్రదానం, డా మారు సేవలు, వృద్ధుల ఆరోగ్యం సంరక్షణ అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. అందులో పాల్గొన్న విద్యార్థులకు సంఘసేవకులు, బహుమతి ప్రదాత శ్రీ కేత లోకేష్ విద్యార్థులకు బహుమతులను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతులు వచ్చినవారిలో ఎస్.షమీమ్, ఎస్.జి. ఆసిఫ్, బి.ఎ. మొదటి సంవత్సరం, ఎ. నవ్య శ్రీ, ఎస్. సాయి నిఖిల్, బి.ఎస్.సి.మొదటి సంవత్సరంకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ధర్మవరం, వైస్ చైర్మన్ పోల ప్రభాకర్, ఎన్జీఓ కోఆర్డినేటర్ డాక్టర్ సత్య నిర్ధారన్, శ్రీ చౌడేశ్వరి సేవా సమితి ఆర్గనైజర్ బీరే శ్రీరాములు బహుమతిలను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతరులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## షిర్డీసాయి బాబా ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంకటాపురం పంచాయతీ నల్లగుట్ట పల్లి గ్రామంలో చేపట్టిన షిర్డీ సాయిబాబా ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన మహిళా భక్తురాలు సాతర్ల రమణమ్మ సోమవారం లక్ష రూపాయలు విరాళం అందించారని సాయిబాబా భక్త మండలి సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. షిర్డీ సాయిబాబా ఆలయ నిర్మాణం చేపట్టగా గ్రామానికి చెందిన సాతర్ల రమణమ్మ తన భక్తిని చాటుకుని తనవంతుగా పెద్ద మొత్తంలో లక్ష రూపాయలు విరాళం అందించడం అభినందనీయమని భక్త మండలి సభ్యు లు,భజన బృందం సభ్యులు, గ్రామస్తులు పేర్కొన్నారు. దాత సాయిబాబా భక్తురాలు సాతర్ల రమణమ్మ షిర్డీ సాయిబాబా మందిరంలో లక్ష రూపాయలు అందించిన సందర్భంలో ఆమెకు శాలువా కప్పి సన్మానించి ఆమె సేవా గుణాన్ని పలువురు కొనియాడారు.

## ఒంటిపూట బడులు ప్రారంభించాలి : ఎస్టీయు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఒంటిపూట బడులు ప్రారంభించాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు మండుతున్న వేళ రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగి వడగాలులు వీచే ప్రమాదముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యం లో పిల్లల ఆరోగ్య రీత్యా వెంటనే ముందస్తుగా పాఠశాలలకు ఒంటిపూట బడులు ప్రారంభించాలని తెలిపారు. ఉదయం 10 గంటలు దాటితే చాలు ఎండ వేడి అధికంగా ఉండడంతో పిల్లలకు వడదెబ్బ తగిలి, అనారోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. కావున ప్రభుత్వం స్పందించి తక్షణం ఒంటిపూట బడులు నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజనేయులు యాదవ్, శివయ్య, గోవర్ధన్ రెడ్డి, షఫీ, రమణయ్య, సుదర్శన్ గోపాల్, రామ్మోహన్, లాలూసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్లలరేవులో ఘర్షణ : ముగ్గురికి తీవ్ర గాయాలు






అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని రాప్తాడు మండలం పుల్లల రేపు గ్రామంలో ఉప్పు వివాదం నేపథ్యంలో ఘర్షణ చోటు చేసుకుంది. ఇరు వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు రాళ్లు కట్టెలు కొడవాళ్ళ తో దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో కొండారెడ్డి, దివాకర్ రెడ్డి, కృష్ణా రెడ్డి లకు గాయాలయ్యాయి. పరస్పరం ఒకరిపై ఒకరు రాళ్లు కట్టెలు కొడవళ్లతో దాడి చేసుకోవడంతో ఈ ఘర్షణ చోటుచేసుకుంది. తీవ్ర గాయాలైన వారిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వారి ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. వారికి మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.

## గొంతు కోసుకుని యువకుడు ఆత్మహత్యాయత్నం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర పరిధిలోని చంద్రబాబు కొట్టాలకు చెందిన సాయిరాం బాబు అనే యువకుడు గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. తీవ్రమైన కడుపునొప్పి వచ్చిన నేపథ్యంలో యువకుడు తన తల్లికి విషయాన్ని తెలియజేశాడు. దీంతో ఆమె ఆసుపత్రికి వెళ్దామని చెప్పింది. ఇంతలోనే బహిర్భూమికి వెళ్లి వస్తానని చెప్పి తీవ్రమైన కడుపునొప్పి రావడంతో గొంతు కోసుకొని ఆత్మహత్య యతనానికి పాల్పడ్డాడు. దీంతో అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# డంపింగ్ యార్డ్‌ను తొలగించండి- సిపిఎం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరానికి ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డ్ ను తొలగించాలని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్, నగర మేయర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా రాజీవ్ కాలనీ సర్పంచ్ ఆశాభీ మాట్లాడుతూ రాజీవ్ కాలనీ పంచాయతీలో ఉన్న ప్రజలందరూ ఈ డంపింగ్ యార్డ్ వలన తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున ఈ డంపింగ్ యార్డ్ ను ఇక్కడి నుండి తొలగించాలని కోరారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు వీరనారప్ప గారు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ నుండి విషపూరితమైన గాలి,దుర్వాసన వచ్చి పిల్లల ప్రాణాలకు హానికరంగా మారిందని కావున ఈ డంపింగ్ యార్డ్ ను నగరానికి దూరంగా తరలించాలని కోరారు. లెక్చరర్స్ కాలనీ ప్రెసిడెంట్ ఆర్ ఐ ఓ కిష్టప్ప, సురేష్ ,రిటైర్డ్ ప్రిన్సిపాల్ భాస్కర్, టి వీ రెడ్డి, బాలకృష్ణ తదితరులు మాట్లాడుతూ ఉన్నతమైన ఉద్యోగాల్లో ఉండి రిటైర్డ్ అయిన మేము వచ్చిన సొమ్ముతో ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని ఇండ్లు కట్టుకొని ఉంటే ఈ డంపింగ్ యార్డ్ నుండి కలుషితమైన గాలి, దుర్వాసన రావడంతో మా ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నది. కావున ఈ డంపింగ్ యార్డ్ ను తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఈ డంపింగ్ యార్డ్ సమస్యను వీలైనంత తొందరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా కమిషనర్ మాట్లాడుతూ మీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తొందరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వి. రామిరెడ్డి, రాజీవ్ కాలనీ మాజీ సర్పంచ్ హుస్సేన్, టిడిపి నాయకులు రసూల్, రాజీవ్ కాలనీ ఉపసర్పంచ్ మసూద్, సిపిఎం పార్టీ నగర నాయకులు వెంకటనారాయణ, ముర్తుజా,సీన ,వెంకటేష్, ఓబిలేష్, లతీఫ్ ,ఎర్రి స్వామి, వరలక్ష్మి, నూరుల్లా,అనిల్ ,ఇస్మాయిల్ , రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి దారుణ హత్య కేసు ఛేదించిన పోలీసులు

**- ఇద్దరు నిందితులఅరెస్టు, రిమాండ్‌కు తరలింపు**

**- వివాహేతర సంబంధమే హత్యకు కారణం : డి.ఎస్.పి విజయకుమార్**



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండలం వీరాంజనేయ పల్లి వద్ద మామిడి తోటలో వ్యక్తి దారుణ హత్య కేసును ఐదు రోజుల వ్యవధిలోని పుట్టపర్తి పోలీసులు చేదించారు. ఈ మేరకు డిఎస్పి విజయ్ కుమార్ పుట్టపర్తి లో కేసు వివరాలను వెల్లడించారు. వెంగళమ్మ చెరువులో నివాసముంటున్న చియ్యేటి నగేష్ భార్య సునీత బుడ్డన్న గారి దివాకర్ అనే యువకుడితో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయం తెలిసి నగేష్ భార్యను మందలించి పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించాడు. దీంతో సునీత దివాకర్ ఇద్దరు కలిసి నగేష్ ను అంతమొందించాలని ముందస్తు పథకం ప్రకారం గ్రామానికి సమీపంలోని మామిడి తోటలోకి దివాకర్ నగేష్ ను ద్విచక్ర వాహనంలో తీసుకెళ్లి గత నెల 28వ తేదీన మద్యం తాగించి కొడవలితో అతికిరాతకంగా నరికి చంపాడు. దివాకర్ నగేష్ ను ద్వి చక్రవాహనంపై తీసుకెళ్తుండగా గమనించిన నగేష్ బంధువులు అతని ప్రశ్నించగా దాటవేత సమాధానమిచ్చాడు. మృతుని తమ్ముని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దివాకర్ ను సోమవారం రోజున కర్ణాటక నాగే పల్లి వద్ద అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. నిందితుడి సమాచారం మేరకు సునీతను కూడా అదుపులోకి తీసుకున్నారు. కేసు చేదింపులో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను ఎస్పీ రత్న అభినందించారు. విలేకరుల సమావేశంలో పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్ తో పాటు పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్ ,పుట్టపర్తి రూరల్ ఎస్సై లింగన్న ,బుక్కపట్నం ఎస్సై కృష్ణమూర్తి , సిబ్బంది పాల్గొన్నారు

# చిన్నారులకు ఉచితంగా వినికిడి పరికరాల అందజేత




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ బాల ఆరోగ్య కేంద్రం కార్యక్రమం జిల్లా త్వరిత చికిత్స కేంద్రం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అనంతపురం నందు జిల్లా వైద్యశాఖ అధికారి మరియు సూపరింటెండెంట్ వారి ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. జి. నారాయణస్వామి బర్త్ డిఫెక్ట్ మాసోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వినికిడి లోపం గల బాల బాలికలకు వారి తల్లిదండ్రులకు పుట్టుకతో వచ్చు లోపాలపై అవగాహన కల్పించి తదుపరి వినికిడి లోపం గల 11 మంది పిల్లలకు వినికిడి యంత్రాలను అందించడమైనది డా" నారాయణస్వామి మాట్లాడుతూ ఈ త్వరిత చికిత్స కేంద్రం నందు అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు పుట్టుకతో వచ్చు లోపాలను త్వరితంగా సకాలంలో గుర్తించి అవసరమైన వారికి చికిత్సలు, వినికిడి యంత్రాలు మరియు రిహబిలిటేషన్ ఇవ్వడం జరుగుతోందన్నారు . ఈ కార్యక్రమం ప్రారంభమైన 2017 సంవత్సరం నుంచి ఈ చికిత్స కేంద్రం నందు 4298 పిల్లలకు వినికిడి లోప సమస్య ఉన్నట్లు గుర్తించడం జరిగింది . అందులో బెరా పరికరం ద్వారా 1937 మందిని ,పి టి ఏ పరికరం ద్వారా 1337 మందిని మరియు ఓఏఈ ద్వారా 974 మందిని పరీక్షించడం జరిగినది .ఈ సంవత్సరం 2024-25 లో పుట్టుకతో వినికిడి లోపం గల 344 మంది పిల్లలను గుర్తించి 11 మంది పిల్లలకు ఒక్కొక్కరికి రూపాయలు 18000 విలువ గల వినికిడి నివారణ యంత్రాలు ఉచితంగా అందించాము. అంతేకాకుండా ఐదేళ్ల లోపు వయస్సు గల తీవ్రమైన వినికిడి లోపం గల ఇద్దరు పిల్లలకు ఉచితంగా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కాక్లియర్ ఇంప్లాంటేషన్ అనే సర్జరీ చేయించి వినికిడి లోపాన్ని నివారించాము.తదుపరి %జుచీ నూణ ణతీ% రాజేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా త్వరిత చికిత్స కేంద్రం పుట్టుకతో వచ్చు లోపాలు గల పిల్లలకు సకాలంలో చికిత్సలు అందించడం ద్వారా ఎంతో మంది పిల్లలను శాశ్వత వికలాంగులు కాకుండా నివారిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ ఐ సి- మేనేజర్ రజిత, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. శ్రీవిద్య ,ఆడియాలజిస్ట్ గీత, సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారందరికీ శ్రీ ఆలంబన స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచితంగా భోజన సదుపాయం కల్పించారు.

## సీఎం చంద్రబాబు నాయుడు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి..

**– జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహమూర్తి డిమాండ్.**



మడకశిర మేజర్ న్యూస్ : సీఎం చంద్రబాబు నాయుడు చేసిన అనుచిత వ్యాఖ్యలను జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జిమ్మానిపల్లి నరసింహమూర్తి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొత్తం ప్రజానీకానికి ముఖ్యమంత్రి వా లేక పోతే తెలుగుదేశం పార్టీకి చెందినటువంటి వారికి మాత్రమే మీరు ముఖ్య మంత్రి వ అని వైయస్సార్ పార్టీ తరపున ఆయన సీఎం చంద్రబాబు నాయుడును సూటి గా ప్రశ్నించారు.చంద్రబాబునాయుడు రాజ్యాంగ బద్ధంగా ప్రజల చేత ఎన్నుకో బడి నటువంటి మీరు వైయస్సార్ పార్టీ వారికి ఏ పనులు చేయకూడదని, వారి కి పనులు చేస్తే పాముకు పాలు పోసినట్లు అవుతుందని బహిర్గతంగా మాట్లాడడం చూస్తే విడ్డూరంగా ఉందన్నారు. వైస్సార్సీపీ పార్టీ వాళ్లు కూడా పన్నులు, టాక్స్ లు ప్రభుత్వా నికి చెల్లిస్తున్నారనేది గుర్తు పెట్టుకోవాలన్నారు.ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు చేపట్టేటప్పుడు పక్షపాతం గాని రాగద్వేషాలు లేకుండా ప్రజలకుసేవ చేస్తానని,ప్రమాణ స్వీకారం చేసి మీరుఇలా మాట్లాడడం సిగ్గుచేటని, యావత్ రాష్ట్ర ప్రజానీకానికి మీరు బేషరుత్తుగా క్షమాపణలు చెప్పి ముఖ్య మంత్రిగా కొనసాగితే ప్రజలు క్షమిస్తారన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నిండు సభలోనే పార్టీలకు అతీతం తంగా సంక్షేమ పథకాలు అందిస్తానన్న విషయం ఆయన గుర్తు చేశారు. మీకంటే వయసులో చిన్నవారైనా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్ర ప్రజానీకానికి మంచి సందేశం ఇచ్చినవారుగా చిర స్థాయిగా నిలిచిపోయారని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహమూర్తి తెలిపారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీని చంద్రబాబు నిలబెట్టుకోవాలి..

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ..**



పుట్టపర్తి మేజర్ న్యూస్: ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. పేదలకు పట్టణాలలో 2 సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్ల ప్రకారం స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇస్తానని ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ తాము ప్రభుత్వానికి గాని, పోలీసులకు గాని వ్యతిరేకం కాదని, ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇక్కడికి ఆందోళనకు రావడం జరిగింది అన్నారు. మూడు లక్షలకు పైగా రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పేదలకు సంబంధించిన గృహాలకు పదివేల కోట్లు ఎందుకు కేటాయించలేకపోతున్నావని రామకృష్ణ ప్రశ్నించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో టిడ్కో గృహాలకు సంబంధించి డబ్బులు కట్టిన లబ్ధిదారులకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, వారికి గృహాలు అప్పగిస్తామని చెప్పి ఎందుకు నేటికీ ఇవ్వలేదని ప్రశ్నించారు. శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి పేదలు ఇంటి స్థలాలు, గృహాల కోసం ఇక్కడికి వచ్చారని, శ్రీ సత్యసాయి జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా ఉన్న అనగాని సత్యప్రసాద్ ఈ విషయంపై దృష్టి సారించాలన్నారు. పేదలకు వెంటనే ఇంటి స్థలాలు ఇవ్వకపోతే ఇంచార్జి మంత్రిగా ఉన్న అనగాని సత్యప్రసాద్ శ్రీ సత్యసాయి జిల్లాకు వస్తే అడ్డుకోవడం జరుగుతుందన్నారు. పేదవాళ్లకు దక్కాల్సిన భూములు ఇప్పటికీ పెద్దల చేతుల్లో ఉన్నాయని, పేదవాళ్లకు భూములు దక్కేంతవరకు తామ పోరాటం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వేమనారాయణ, కార్యదర్శి మహదేవ్, కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలస్వామి, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్:మండల పరిధిలోని సంకేపల్లి క్రాస్ సమీపాన సోమవారం ఉదయం అనంతపురం వైపు నుండి కదిరి వైపు వెళ్తున్న ఆటో అదుపుతప్పి డివైడర్ ను ఢీకొన్న సంఘటనలో ఓ గుర్తు తెలియని మహిళ మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం నుండి కదిరిలోని తన కుమార్తెను కలవడాని కి ఆటోలో వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించిందని, మృతురాలి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# పాఠశాలల్లో మౌలిక వసతులకు నిధులు మంజూరు చేయండి..

**– ఎమ్మెల్యే పల్లె సింధూర..**



పుట్టపర్తి మేజర్ న్యూస్: పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూర పుట్టపర్తి నియోజకవర్గ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఈ సభ ద్వారా తీసుకొచ్చారు.

విద్యారంగంలో ప్రక్షాళన తీసుకురావాలనే మంచి ఉద్దేశ్యంతో విద్యాశాఖ లో సమూలమైన మార్పు తీసుకొస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రైమరీ,అప్పర్ ప్రైమరీ,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో,కేజీబీవీ,మోడల్ పాఠశాలలు సుమారు 319 దాకా ఉన్నాయని ఇందులో సుమారు 57 పాఠశాలలకు ప్రహరీ గోడలు లేవని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుపోయారు. వాటి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి తగిన నిధులు కేటాయించి సకాలంలో వాటికి ప్రహరీ గోడలు నిర్మాణం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. గత ప్రభుత్వ హయాంలో నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో భవన నిర్మాణ పనులు జరిగాయని,అందులో చాలా వరకు సిమెంట్ లేకపోవడం,తగిన నిధులు లేక పోవడంతో అసంపూర్తిగా నిలిచిపోయాయని,వాటిని ప్రభుత్వం ద్వారా మళ్ళీ పునః ప్రారంభించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని కోరారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని సుమారు 106 పాఠశాలల పైకప్పులు శిథిలావస్థకు చేరుకున్నాయని ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థులకు సరిపడే తరగతి గదులు లేవని, అదనపు తరగతి గదుల నిర్మాణానికి తగిన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గంలోని 14 ప్రభుత్వ పాఠశాలలో వంటగదులు లేవని, విద్యార్థులు మంచినీళ్లు త్రాగేందుకు మరో 38 పాఠశాలలో త్రాగునీటీ శుద్ధి కేంద్రాలు అవసరమని వాటిని తక్షణం ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులకు నీటి దాహర్తి తీరుతుందని మంత్రిని కోరారు. 11 పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటి నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి న్యాయం చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రభుత్వాన్ని కోరారు.ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ పుట్టప ర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అడిగిన సమస్యలను దశలవారీగా ప్రభుత్వం పనులు చేపడుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణానికి సుమారు 3000 కోట్లు పైగా నిధులు అవసరమవుతాయని మంత్రి సభ దృష్టికి తీసుకొచ్చారు. మనబడి మన భవిష్యత్తు కార్యక్రమం, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణ పనులకు చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. వన్ స్టార్ టూ స్టార్ గ్రేడింగ్ ప్రకారం పాఠశాలల అభివృద్ధికి ముందుకు వెళ్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. లీకేజ్ అవుతున్న పాఠశాలల భవనాలలో త్వరగా మరమత్తు పనులు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు ఇస్తామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు,వంట గదులు,మరుగుదొడ్లు నిర్మాణం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలకు మంత్రి నారా లోకేష్ ప్రభుత్వం ద్వారా వెల్లడించారు.

# ఎంపీపీపై దాడి అమానుషం..

**– సమస్యలున్న చర్చలతో పరిష్కరించుకోవాలి – బీసీ నాయకులు**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పై కూటమి పక్షా లకు చెందిన అగ్రవర్ణాల వారు భౌతిక దాడి చేయడం అమానుషమని, ఏదేని సమస్యలు ఉన్నా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని బీసీల సాయం లేకపోయినా ఏ పార్టీకి మనుగడ ఉండదు. సోమవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు బీసీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ఎంతో నమ్మకం, ఆశయంతో కూటమి పక్షాలకు అధికారం అందజేశారని, ప్రజల నమ్మకం వమ్ము కాకుండా కూటమి పక్ష నాయకులు ఐక్యతతో ప్రజలకు సేవలందించి వారి ఆకాంక్షలు నెరవేరేలా పాటుపడాలన్నారు. . మండలం లో ఏదేని సమస్య నెలకొన్న సామరస్యంగా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, అహం భావం అహంకారంతో దాడులు చేయడం దారుణం అన్నారు. ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ఏదైనా తప్పు చేసిన దాని పరిష్కారానికి చర్చించుకొని సామరస్యంగా పరిష్కరించుకోవాలని, భౌతిక దాడులకు దిగడం తగదన్నారు. భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తల ఎత్తిన అందరూ కలిసి చర్చించుకుని సామరస్యంగా పరిష్కరించుకోవడానికి ప్రయత్నిద్దాము అన్నారు, అధిక జనాభా కలిగిన బడుగు బలహీన వర్గాలపై దాడులు, దౌర్జన్యా లకు పాల్పడిన వైకాపా మనుగడ కోల్పోవడం గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో పత్రా సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట కృష్ణయ్య, జిల్లా బీసీ కార్యదర్శి కృష్ణమూర్తి, విశ్వబ్రాహ్మణ సంఘం మండల ప్రధాన కార్య దర్శి రాము, కేతినేని లోకేష్, రాష్ట్ర దూదే కుల సంఘ కార్యదర్శి హైదర్ వలీ, బాపినేని సుధీర్, అమీర్ భాష, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్ర, ఎంపీటీసీ మంజునాథ్ పాల్గొన్నారు.

## జిల్లాలోని నిరుద్యోగులకు కంప్యూటర్ శిక్షణ..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని ఉప్పరపల్లి రోడ్డు లో ఉన్న ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్ లో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు కంప్యూటర్ లో అత్యుత్తమ శిక్షణను అందిస్తున్నామని ఏఎఫ్ ఎకాలాజీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వైవి మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపుని చ్చారు. వారికి అనంతపురంలోని ఏఎఫ్ ఎకాలజీ సెంటర్లో 60 రోజులపాటు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. వారికి కంప్యూటర్ శిక్షణతో పాటు ఎమ్మెస్ ఆఫీస్, లైఫ్ స్కిల్స్, వర్క్ ప్లేస్ ఎథిక్స్, బేసిక్ స్పోకెన్ ఇంగ్లీష్, కస్టమర్ రిలేషన్ స్కిల్స్, కోర్సులలో వారికి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగ అవకాశాలను కూడా కల్పిస్తామన్నారు. వారికి 45 రోజులపాటు ఈ శిక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు 20 నుంచి 35 ఏళ్ల లోపు ఉండాలి అన్నారు. వారు ఇంటర్మీడియట్ డిప్లమా డిగ్రీ ఇంజనీరింగ్ పాస్ ఫెయిల్ అయినవారు అర్హులని తెలిపారు. శిక్షణా సమయంలో మధ్యాహ్నం భోజనం అందించడం జరుగుతుందన్నారు. పూర్తయిన తదనంతరం ప్రతి విద్యార్థికి ఉచితముగా సర్టిఫికేట్ ఇవ్వబడుతుంది. శిక్షణానంతరం ప్రతి విద్యార్థికి 100% వివిధ సంస్థల యందు ఉద్యోగ అవకాశములు పొందుట కొరకు సహకారం కల్పించబడును. మరిన్ని వివరముల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు : 73969 50345. నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ శిక్షణా కార్యక్రమాలను వినియోగించుకొని ఉపాధి అవకాశములు పొందవలసినదిగా కోరడమైనది.



## రెగ్యులర్ తహశీల్దార్‌ను నియమించండి

### – సిపిఎం నాయకులు డిమాండ్

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల కేంద్రంలోని కార్మిక కర్షక కార్యాలయంలో సిపిఎం నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ చిలమత్తూరు మండలం జిల్లా లోనే అతిపెద్ద మండలం. మండలంలో భూ సమస్యలు ఇతరత్రా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. మండలానికి రెగ్యులర్ తహసీల్దార్ లేరు. మండలంలోని కార్యాలయంలో ప్రజలు వివిధ సమస్యలపై కార్యాలయం చుట్టూ తిరుగుతూ సమ స్యలు పరిష్కారానికి నోచుకోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇన్చార్జి తహశీల్దార్ గా ఉన్నప్పుడు అనేక అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. పట్టాదారు పాసు పుస్తకాలు కోసం, ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లపై సంతకాల కోసం, 1 బి హెూల్డ్ లో పడిన సందర్భంలో తహశీల్దార్ లేకపోవడంతో ఒక్క రోజులో సమస్య పరిష్కారం అయ్యే.. సమస్య వారం రోజులు అయిన సమస్య పరిష్కారం కావడం లేదు. అప్పుడప్పుడు చుట్టపు చూపుగా ఆఫీసులకు వస్తున్నారు. చిలమత్తూరు మండలానికి తహశీల్దారు ఉన్నట్టా? లేన్నట్టా ?అని ప్రజలు చర్చించుకొంటున్నారు. మండలానికి రెగ్యులర్ తహసిల్దార్ ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బాలపురం వెంకటేష్, నాయకులు రామ చంద్ర, నరసింహులు, రైతు సంఘం నాయ కులు సదాశివరెడ్డి, నాగరాజు, వెంకటేష్ నాయక్, ఆనంద్ నాయక్, ఆదినారా యణప్ప , తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిని ఢీకొన్న ద్విచక్ర వాహనం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని పీవీకేకే కళాశాల వద్ద రోడ్డు దాటుతున్న విద్యార్థిని ద్విచక్ర వాహనం ఢీకొని విద్యార్థిని కావ్యకు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. రోడ్డు దాటుతుండగా ఒక్కసారిగా వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనదారుడు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విద్యార్థిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వివాహిత ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : నగర శివారులోని విద్యారణ్య నగర్ లో అరుణ అనే వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యాయ త్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఆదివారం ఉదయం ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా ఆమెను నగరం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్య సేవల కోసం బెంగళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆమె మృతి చెందింది. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాలల్లో మనోవికాసం – బాలవాణి కార్యక్రమం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : దేశ పురోభివృద్ధి సాధించడంలో విద్య తో పాటు కళలు కూడా ఎంతో అవసరమని , మనిషి సృజనాత్మక జీవితంకోసం కళలు, సాహిత్యం ఎంతో దోహదపడు తాయని, బాలల్లో మనోవికాసానికి రేడియోకార్యక్రమాలు ఎంతగానో తోడ్పడు తాయని పామిడి మండలం ప్రథమ మండల విద్యాధికారి జయానాయక్ అన్నారు. మండలంలోని నాగిరెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాల లో రేడియో రికార్డింగ్ కార్యక్రమం అలాగే చిత్రలేఖనం లో ప్రతిభ చూపిన చిన్నారులకు బహుమతి ప్రదానం జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి రేడియో డైరెక్టర్ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. మండల రెండవ విద్యాధికారి సత్యనారాయణ పాల్గొని రేడియో విశిష్టత ను తెలియజేశారు. చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు గార్లదిన్న మండల ప్రాథమిక ఉపాధ్యాయుడు ఎల్. ఆర్. వెంకటరమణ బహుమతులు అందచేశాడు. ఆట పాటల తో పాటు కళలు కూడా పిల్లలు అభ్యసించాలని, అప్పుడే పిల్లలు పరిపూర్ణమైన వ్యక్తులు కాగలరని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుళ్ళాయప్ప అన్నారు. ఎన్. ఆర్. కాలనీ ప్రాథమిక పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో చిత్రలేఖనం పోటీ విజేతలు.. సీమలో, మీ నాక్షి, కౌశిక్, తమాషా, తన్వి, అబ్దుల్ సుభహాన్, దర్శన్,



అనూభాయ్,దేవి,విజయకుమార్ అందుకున్నారు. వీరికి అనంతపురం లోపల రెయిన్ బో ఆర్ట్ స్కూల్ వారు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు – రామాంజనేయులు, పెద్ద నారాయణ స్వామి, నారాయణ స్వామి, మన్సూర్ అలీ, నాగలక్ష్మి, సంయుక్త, సుభాషిణి తల్లిదండ్రులు కమిటీ ఛైర్మన్ ఐషు పాల్గొన్నారు... కార్యక్రమంలో హేమంతరాజ్, ప్రభాకర్ రెడ్డి ఇంకా విద్యార్థి నేస్తం సభ్యులు పరిమళ, సుజాత, వంశీ, సునీల్ అభినందనలు తెలిపారు. రేడియో కార్యక్రమం లోపాల్గొని, పతకాలు సాధించిన చిన్నారులను మండల ఉపాధ్యాయులు,( ప్రజలు అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ కార్మికుడికి గాయాలు

### – మున్సిపల్ కార్మికుల సంఘం నాయకుల ఆవేదన

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికులకు కాళ్లు చేతులు విరిగిపోతే సగం వైద్యంతో పనికే పరిమితం,, అనారోగ్యంతో మరణిస్తే తిరిగిరాని లోకంకీ వెళ్లి స్మశానాలకే పరిమితం , మున్సిపల్ కార్మికుల తలరాత ఎప్పటికీ మారెను ? రెండవ సర్కిల్లో విధులు నిర్వహిస్తున్న లిఔట్సోర్సింగ్ కార్మికుడు ఎం శివలి గుంజారపేటలో నలుగురు చేసే పనిని ఒక్కరే చేయడంతో కాలువ మీద ఉన్న బండలు విరిగిపడి చేతి వేళ్ళు నుజ్జు నుజ్జు కావడం జరిగినదిలి , సమాచారం తెలిసిన వెంటనే రాష్ట్ర అధ్యక్షులు కే నాగభూషణం జిల్లా అధ్యక్షులు ఏటీఎం నాగరాజు నగర కార్యదర్శి సాకే తిరుమలేష్ గవర్నమెంట్ హాస్పిటల్ కు హాజరై వెంటనే లినగరపాలక సంస్థకు సంబంధించిన ఎంహెచ్ఓ విష్ణుమూర్తి సార్ గారికి సమాచారం అందజేయడం జరిగినది , వెంటనే ఎం.హెచ్.ఓ విష్ణుమూర్తి సార్ గారు గవర్నమెంట్ హాస్పిటల్ కి హాజరై ఔట్సోర్సింగ్ కార్మికుడు ఎం శివా కి , అక్కడున్న డాక్టర్ల ద్వారా మెరుగైన వైద్యం అందించి. నుజ్జు నుజ్జు అయిన వేలకు దాదాపుగా 11 కుట్లు దగ్గరుండి వేయించి సెప్టిక్ కాకుండా టీటీ ఇంజక్షన్లను అలాగే శివ వేళ్ళు తొందరగా నయం ఏవిధంగా ట్యాబ్లెట్లను అందజేస్తూ , వైద్యంతో కూడిన సెలవులు 20 రోజులు ఇవ్వడం జరిగినదిలి , నగరపాలక సంస్థ ఎంహెచ్ఓ విష్ణుమూర్తి సిఐటియుగా కార్మికుడు గురించి సమాచారం తెలిసిన వెంటనే మెరుగైన వైద్యం అందించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూలి , సిఐటియు నాయకత్వం వారు మాట్లాడుతూ ఈరోజు అనంతపురంలో పట్టణ ప్రజలకు అనుకూలంగా 1400 మంది కార్మికులు పనిచేసే చోట కేవలం 600 మంది పైచిలుగా విధులు నిర్వహించడంలో , అనేక యాక్సిడెంట్లతోనూ పని ప్రదేశాల్లో బండలు విరిగిపడటంతో కాళ్లు చేతులు విరిగిపోయి , సరైన వైద్యం అందక విరిగిపోయిన కాళు చేతులు సెట్ అవ్వక అనేక ఇబ్బందులు గురి పడుతూ కూడా అనంతపురంనీ సుందరీకరణ చేసే విషయంలో , ఎక్కువ శాతం



కార్మికులు అనారోగ్యంతో కూడా మరణించడం జరుగుతున్నది, కావున అనంతపురం పట్టణ ప్రజలకు అనుకూలంగా కార్మికుల సంఖ్య పెంచి పని భారంతో ఇబ్బంది పడుతున్న కార్మికులకు పని భారం తగ్గించి , ప్రతి ఒక్క కార్మికుడిని కార్మికురాలని కాపాడాలని ఇంక ఎంతమంది కార్మికులు కాళ్లు చేతులు విరిగి మరణిస్తే అనంతపురం నగరపాలక సంస్థ కార్మికుల సమస్యలను పట్టించుకుంటారు , ఇప్పటికైనా అనంతపురం నగరపాలక సంస్థకు సంబంధించి కార్మికుల సంఖ్య దాదాపుగా 400 మంది కార్మికులను తీసుకొని అనంతపురం పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా నడవాలనిలి అనంతపురాన్ని సుందరీకరణ చేయాలని, కార్మికులకు పని భారం తగ్గించాలని , కార్మికుల సంఖ్య పెంచితే ఉన్న కార్మికులను కాపాడుకున్న వాళ్ళం అవుతామని , అనంతపురం లిపట్టణ ప్రజలకు మరింతగా సేవలు చేయడానికి ప్రతి కార్మికుడు కార్మికురాలు కృషి చేస్తారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాములి, ఇలాగే ప్రతిరోజు ప్రతి కార్మికుడు కార్మికురాలు యాక్సిడెంట్లతోనూ అనారోగ్యాలతో మరణిస్తుంటే , కార్మికుల కష్టాలను అధికారులు పట్టించుకోకపోతే మున్సిపల్ కార్మికుల సమస్యల పైన ఆందోళన పోరాటాలు చేపడుతామని తెలియజేయడం జరిగినది.

## పీవీ సునీల్ కుమార్ ఏకపక్ష సస్పెన్షన్ కుట్రలో భాగమే

### – వైఎస్ఆర్ సిపి ఎస్సీ సెల్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు లబ్బే రాఘవ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేయడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని అనంతపురం జిల్లా వైఎస్ఆర్ సిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు లబ్బే రాఘవ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అనుమతి లేకుండా సునీల్ కుమార్ విదేశాలకు వెళ్లారనే కారణంగా ఆయనను సస్పెండ్ చేస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైఎస్ఆర్ సిపి నాయకులను, కార్యకర్తలను రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుపరుస్తోందని అన్నారు. ఒక విధానంతో కూటమి ప్రభుత్వం ధమన కాండను సృష్టిస్తోందని అన్నారు. అందులో భాగంగానే దళిత ఐఏఎస్ లను, ఐపీఎస్ లను కూడా వదలకుండా ఉన్నారన్నారు. పీవీ సునీల్ కుమార్ పూర్తిగా తన సొంత



ఖర్చులతో, వ్యక్తిగత హెూదాలో అమెరికాలో ఉంటున్న కుమారుడిని చూడటానికి వెళ్లారన్నారు. అయినా సస్పెండ్ చేయడం కేవలం ప్రభుత్వ కుట్రగానే భావించాల్సి ఉంటుందన్నారు. నిబంధనల ప్రకారం మొదటగా నోటీసులు జారీ చేసి ఆయన వివరణ అడగాలి. ఆయన ఇచ్చే వివరణ సంతృప్తికరంగా లేకపోతే అప్పుడు తదుపరి చర్యలు తీసుకోవాలి గానీ కూటమి ప్రభుత్వం ఈ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం కనీసం నోటీసు జారీ చేయకుండా ఏకపక్షంగా సస్పెండ్ చేయడం సరైనది కాదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వెనుకబడిన వర్గాల అధికారులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇవ్వకుండా ఉద్దేశ పూర్వకంగా అవమానిస్తోందన్నారు.

ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, భారత రాజ్యాంగంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించాలని, ఇలాంటి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ఇంప్లిమెంట్ చేయాలని చూస్తున్న ఈ కూటమి ప్రభుత్వానికి వైయస్ఆర్సీపీ ఎస్సీ సెల్ విభాగం నుంచి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.



## మద్దానేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం

రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలంలోని 74 ఉడేగోళం వద్ద వెలిసిన శ్రీ మద్దానేశ్వరస్వామి జాతర సందర్భంగా విచ్చేసిన భక్తులకు గుమ్మగట్ట మండలం నేత్రపల్లి గ్రామానికి చెందిన క్లాస్1 కాంట్రాక్టర్ ఆర్టీ లక్ష్మీకాంతారెడ్డి సోమవారం ఉచిత అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 4వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బసవరాజు, జడ్పీటీసీ మల్లికార్జున, మురడి ఆనంద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, తిప్పారెడ్డి, ఆయతపల్లి జనార్ధన్ రెడ్డి, దండు హనుమేష్, రాయంపల్లి అంజి, ఆయతపల్లి రఘు, గ్రామదట్ల రఘు, వరికూటి రామకృష్ణారెడ్డి, కొండాపురం రామన్న, సీతారామిరెడ్డి, యోగానందగౌడ్, ధరణేష్ పాల్గొన్నారు.

## పుట్టపర్తికి పెద్ద ఎత్తున కదిలిన సిపిఐ శ్రేణులు




హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక నియోజకవర్గం నుండి సోమవారం పెద్ద ఎత్తున సిపిఐ ఆధ్వర్యంలో దాదాపు 400 మంది సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో కదిలిన దృశ్యం ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం కేటాయించి, ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని, టిట్కో ఇండ్లను పూర్తి చేసి వెంటనే లబ్ధిదారులు అందించాలని, పేదల వేసుకున్న గుడిసెల కు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్లతో పెద్ద ఎత్తున సిపిఐ శ్రేణులు ప్రజలు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్ లేపాక్షి మండల కార్యదర్శి శివప్ప ,మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాబీర, జిల్లా ఉపాధ్యక్షురాలు అనూష, సహాయ కార్యదర్శి యాస్మిన్, కార్యవర్గ సభ్యులు సమివుల్లా, లక్ష్మీనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కమల్ భాష, చిలమత్తూరు మండల కార్యదర్శి బాలచంద్ర, నాగిరెడ్డి లేపాక్షి సహాయ కార్యదర్శి గౌతమ్, హిందూపురం నాయకులు శ్రీనివాసులు, చాంద్ బాషా, లింగప్ప, నౌషాద్ ఏఐవైఎఫ్ నాయకులు విజయ్, శివ, జిలాన్, ఫైరోజ్ పాల్గొన్నారు.

## భర్త మరణ వార్త విని భార్య ఆత్మహత్య

హిందూపురం మేజర్ న్యూస్:- రూరల్ మండల పరిధిలోని కొటిపి లో విషాద సంఘటన చోటుచేసుకుంది. భర్త మరణం జీర్ణించుకోలేక చెట్టుకు ఉరి వేసుకొని భార్య ఆత్మహత్య పాల్పడింది. కొటిపి గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి (61) అనే వృద్ధుడు గుండెపో తో మృతి చెందాడు. అయితే భర్త ఆకస్మిక మరణం తట్టుకోలేక భార్య భాగ్యమ్మ (58) ఇంటి పక్కనే ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని తనువు చాలించింది. భార్యా,భర్త ఇరువురు కొన్ని గంటల వ్యవధిలో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తిమ్మారెడ్డి కుటుంబం ఒక సాధారణ రైతు కుటుంబం తనకున్న మూడు ఎకరాల పొలంలో తన కుమారుడితో పాటు వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నారు. కొన్ని గంటల వ్యవధిలో భార్యా భర్తలు మృతి చెందడంతో గ్రామస్తుల తోపాటు సహచర బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని భాగ్యమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు హిందూపురం జిల్లా ప్రభుత్వా సుపత్రికి తరలించారు.



# రైతుల సమస్యలను పరిష్కరించండి

### - తహసిల్దార్ కరుణాకర్ కు వినతి పత్రం అందచేత - జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, మండల రైతు సంఘం అధ్యక్షులు రామకృష్ణారెడ్డి., వైయస్సార్సీపి అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి,

మడకశిర, మేజర్ న్యూస్: రైతుల సమస్యలను పరిష్కరించి వారి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక పట్టణంలోని సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద రైతులతో కలిసి వారు నిరసన కార్యక్రమం చేపట్టారు. తోలుతగా కొడిగే పల్లి కేతేపల్లి గ్రామాల రైతులు కలసి తమకు సాగు పట్టాలను ఇవ్వాలని తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం పంట సాగు చేసిన ప్రతి రైతుకు సాగు పత్రాలను కచ్చితంగా అందచేస్తామని తాసిల్దార్ కరుణాకర్ రైతులకు సూచించారు. అనంతరం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వాలు మారిన రైతుల పరిస్థితి మాత్రం మారడం లేదన్నారు. రైతుల. ప్రధాన సమస్యలు అయినా పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ,హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి అన్ని చెరువులకు ప్రభుత్వం సాగునీరు అందించాలన్నారు. ,ఎస్సీ జెడ్ పేరుతో రైతుల నుండి సేకరించిన భూములలో పరిశ్రమలను విరివిగా ఏర్పాటు చేసి, రైతు కుటుంబాల పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. లేని యెడల ఆ సేకరించిన భూమిని రైతులకు ప్రభుత్వం తిరిగి ఇవ్వాలన్నారు. అదేవిధంగా సాగు చేసి ప్రతి రైతుకు ప్రభుత్వం ఉచిత ట్రాన్స్ఫార్లను అందించి,పగటిపూటే 9 గంటల కరెంటును ఉచితంగా రైతులకు అందించాలన్నారు., స్టార్టర్లకు అమర్చిన స్మార్ట్ మీటర్లు తొలగించాలని , పట్టు రైతులకు ప్రభుత్వం ఇన్సెంటివ్ ఇవ్వాలన్నారు.., జింకల సమస్య ఉన్న ప్రాంతాల్లో రైతులకు కంచి ఏర్పాటుకై 50 శాతం సబ్సిడీ ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలన్నారు. అదేవిధంగా పాడి రైతుల కు లీటర్ పై పది



రూపాయలు ఇన్సెంటివ్ ఇవ్వాలని, పంటలకు మరియు పశువులకు ఉచితంగా ఇన్సూరెన్స్ ప్రభుత్వం కల్పించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని వంద రోజుల నుండి 200 రోజులకు పెంచి, కూలీ రోజువారి వేతనం 600 రూపాయలు ఇవ్వాలన్నారు. మరి ముఖ్యంగా రైతు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలన్నారు.. పైన తెలిపిన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు తాసిల్దార్ కరుణాకర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, మడకశిర రైతు సంఘం అధ్యక్షుడు సోము కుమార్, ఉపాధ్యక్షుడు అక్కంపల్లి రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంజునాథ్, వైయస్సార్సీపి అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి , ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈరేష్, రైతు సంఘం నాయకులు సి ఆర్ రెడ్డి, పాల రైతు సంఘం అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి,రైతులు సిఆర్ రెడ్డి హనుమంతరాయప్ప, వేమారెడ్డి పాల్గొన్నారు.

## అధికారి పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్ న్యాయ సూత్రాలకు విరుద్ధం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేయడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కటిక జయరాం పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా సునీల్ కుమార్ విదేశాలకు వెళ్లారనే కారణంగా ఆయనను సస్పెండ్ చేస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సరైనది కాదన్నారు. పీవీ సునీల్ కుమార్ పూర్తిగా తన సొంత ఖర్చులతో, వ్యక్తిగత హోదాలో అమెరికాలో ఉంటున్న కుమారుడిని చూడటానికి వెళ్లారని, అయినా సస్పెండ్ చేయడం కేవలం ప్రభుత్వ కుట్రగానే భావించాల్సి ఉంటుందన్నారు. నిబంధనల ప్రకారం నోటీసు జారీ చేసి ఆయన వివరణ కోరాలని తెలిపారు. ఆయన ఇచ్చే వివరణ సంతృప్తికరంగా లేకపోతే అప్పుడు తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఈ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోలేదని తప్పుపట్టారు. ప్రభుత్వం కనీసం నోటీసు జారీ చేయకుండా ఏకపక్షంగా సస్పెండ్ చేయడం సరైనది కాదు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వెనుకబడిన వర్గాల అధికారులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇవ్వకుండా ఉద్దేశ పూర్వకంగా అవమానిస్తోందన్నారు ఉద్యోగులపై కక్షసాధింపు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ బాబు,రాజ రమేష్, హృషికేశ్, శాంతి ముని,పవన్ లక్ష్మినారాయణ,నాగరాజు,ఆంజనేయులు, నాగార్జున, బొజ్జ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద ధర్నాకు తరలిన సిపిఐ నాయకులు

తనకల్లు, మేజర్ న్యూస్ : ఇల్లు లేని నిరుపేదలందరికీ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షలు మంజూరు చేయాలని సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమానికి మండలం లోని సిపిఐ నాయకులు, కార్యకర్తలు సోమవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రెడ్డప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి తామే ఇళ్లు కట్టిస్తామని చెప్పిన హామీని వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర మేజర్ న్యూస్: తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి భక్తిశ్రద్ధలతో 41 రోజులపాటు చేసిన శివ మాల దీక్షను సోమవారం శ్రీశైలం మల్లన్న సన్నిధిలో మల్లికార్జున స్వామి, భ్రమరాంబిక అమ్మవారికి ఆయన సమర్పించారు. అనంతరం స్వామివారికి ఆయన ఆలయ అర్చకులతో రుద్రాభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ప్రాకారోత్సవం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గుండుమల సర్పంచ్ చంద్రప్ప, మాజీ సర్పంచ్ ఆంజనేయులు రాధమ్మ, నాయకులు, శివ స్వాములు, భక్తా దులు తదితరులు పాల్గొన్నారు.



## ఉరివేసుకుని వ్యక్తి మృతి

రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీకి చెందిన శ్రీనివాసులు (40) అనే వ్యక్తి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ ఇంట్లో దుర్వాసన వస్తుండగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి చూడగా పైకప్పుకు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. కాగా బంధువులు తెలిపిన వివరాల మేరకు శ్రీనివాసులు భార్య స్వగ్రామమైన బళ్లారి జిల్లా మోకా తాలూకా కలుపుట్టణహళ్లి గ్రామంలో బేల్దారి పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. భార్య తమ్ముడు మరియు భార్య తో గొడవపడి గత బుధవారం రాయదుర్గం వచ్చాడు. ఆరోజు మాత్రమే కనబడినట్లు స్థానికులు పోలీసులకు తెలిపారు. దుర్వాసన రావడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు.

## పెట్రోల్ పోసుకుని మహిళ మృతి



రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని శాంతినగర్ లో నివశించే నాగల్లి శివమ్మ (68) ఆదివారం తెల్లవారుఝామున ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య పాల్పడింది. మంటలకు తట్టుకోలేక బయటకు వచ్చి బళ్లారి రోడ్డు పెట్రోల్ బంక్ ఎదురుగా మట్టిరోడ్డులో కింద పడి మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆత్మహత్యకు గల కారణాలను డీఎస్పీ రవిబాబు సమక్షంలో అర్బన్ సీఐ జయానాయక్ విచారణ చేపట్టారు. అనారోగ్యం బారిన పడిన శివమ్మ పలుచోట్ల వైద్యం చేయించుకున్నప్పటికీ నయం కాకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసిందన్నారు.. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు సీఐ జయానాయక్ తెలిపారు.

## నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

తలుపుల, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లస్థలాలపాటు ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం 500 మందితో సిపిఐ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పుట్ట పర్తికి బయలుదేరడం జరిగింది. తలుపుల మండల కార్యదర్శి ఈశ్వరయ్య , డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి అంజన బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం, 5 లక్షల ఇల్లు నిర్మించుకోవడానికి ఇస్తామని హామీ ఇచ్చారని నేటికీ ఇంతవరకు నెరవేర్చలేదనారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య, డి హెచ్ పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్వి రమణ, మండల జెఎస్టియు కార్యదర్శి సిద్దయ్య, హుస్సేన్ భాష, భారీగా మహి ళా సంఘం ఏవైఎఫ్ అశోక్ హరి, ఖాదర్ బాషా, మహిళలు పాల్గొన్నారు.

## కంది కట్టెకు నిప్పు పెట్టిన దుండగులు

### - రూ.2 లక్షల పైగా నష్టం



నంబలపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని వెలి చెలమల గ్రామం వద్ద గుర్తు తెలియని దుండగులు కుప్ప వేసిన కంది కట్టెకు నిప్పు పెట్టారు. వివరాలు ఇలా ఉన్నాయి.. వెలిచెలమల గ్రామానికి చెందిన మంద శీను కంది పంట సాగు చేసి, నూర్పిడి కోసం కంది కట్టెను కుప్పగా ఉంచుకున్నారు. రెండు, మూడు రోజుల్లో పంటను నూర్పిడి చేసేందుకు సిద్ధమవుతుండగా సోమవారం సాయంత్రం అటుగా వెళుతున్న గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీనితో ఐదు ఎకరాల్లోని కంది కట్టే అగ్నికి ఆహుత యింది. ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ దేవేంద్ర నాయక్ పాల్గొన్న కందికట్టను పరిశీలిం చారు. దాదాపు రెండు లక్షల పైగా నష్టం వాటిల్లినట్లు రైతు కన్నీంటి పర్యంత మయ్యారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు తహసిల్దార్ తో వాపోయారు. నష్టాన్ని అంచనా వేసి ఆదుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తహసిల్దార్ రైతుకు భరోసా ఇచ్చారు.

## గెజిట్ ప్రకారం సుంకాలు వసూలు చేయాలి - సిఐటియు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : తోపుడు బండమీద వ్యాపారాలు చేసే చిరు వ్యాపారస్తుల వద్ద, అదేవిధంగా రైతుల వద్ద సుఖాలు వసూలు చేసే కాంట్రాక్టర్లు మున్సిపాలిటీ ఎజక్ట్ ప్రకారం వసూలు చేయకుండా అధికంగా వసూలు చేస్తున్నారని, అటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐటియు మండల కన్వీనర్ జే వి. రమణ, కో కన్వీనర్లు ఆదినారాయణ, అయూబ్ కాన్ మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కు వినతి పత్రాను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం మున్సిపల్ పరిధిలో తోపుడు బండ్లకు, గంప వ్యాపారస్తులకు, ఆటోల మీద చేసే వ్యాపారస్తులకు, ప్రతిరోజు సంత మార్కెట్ కు కూరగాయలు తెచ్చే రైతులకు, ఇతరాత్ర స్ట్రీట్ వెండర్స్ కు సుంకాల కాంట్రాక్టర్లు మున్సిపల్ గెజిట్ ప్రకారం సుంకాలు వసూలు చేయకుండా వారి ఇష్టానురాజ్యంగా సుంకాలు వసూలు చేస్తూ రైతులకు పట్టణంలోని చిరువ్యాపారస్తులకు అధిక సుంఖాలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు మండిపడ్డారు. రోజు వారినుంచి అధికంగా సుంకాలు వసూలు చేయడమేకాకుండా సోమవారం జరిగే వారాంతపు సంతదినం అయితే కూరగాయలు అమ్మే వారి దగ్గర 50 రూపాయల దగ్గర నుంచి దాదాపు 300 రూపాయల వరకు అందినంతలో దండుకుంటున్నారని తెలిపారు.



ముఖ్యమైన పండుగలకు పట్టణంలో జరుగు ఉత్సవాలకు చిరువ్యాపారస్తుల దగ్గరనుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, గతంలో అనేక పర్యాయాలు మున్సిపాలిటీ చట్టంలోని గెజిట్ ప్రకారం వసూలు చేయాలని విజ్ఞప్తి చేశామని అయినప్పటికీ, మున్సిపల్ అధికారులు వారిపై ఎటువంటి చర్యలు చేపట్ట లేకపోవడం దారుణం అని తెలిపారు. భవిష్యత్తులో చిరు వ్యాపారస్తులు, రైతులు, ఇతర చిన్న వ్యాపారస్తులతో అధిక సుంఖాలు వసూలు చేస్తే సిఐటియు తోపుడుబండ్ల కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## మహాబలేసు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చిన మెట్టు గోవింద రెడ్డి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కనేకల్ మండలం పూలచెర్ల గ్రామానికి చెందిన వై.యస్.ఆర్.సీపీ కార్యకర్త మహాభలేష్ భార్య, వారి కుటుం బ సభ్యులు రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. విషయం తెలుసుకొన్న రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సోమవారం అనంతపురం ఆసుపత్రి నందు మహాభలేష్ ని ఓదార్చారు. ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ కణేకల్ మండలం పూలచెర్ల గ్రామానికి చెందిన మహాభలేష్ కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదం లో మరణించడం చాలా బాధాకరమని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు, ప్రయాణ సమయం లో తగు జాగ్రత్తలు తీసుకోని క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కణేకల్ మండల కన్వీనర్ బ్రహ్మ నందరెడ్డి, జిల్లా



ఉపాధ్యక్షులు మారేంపల్లి మారెన్న, మండల ఉపాధ్యక్షులు, వేమన్న, మండల నాయకులు పాల్గొన్నారు.

### రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్

## సత్యసాయి బాబా జిల్లా కార్యవర్గం ఏర్పాటు..

### - జిల్లా అధ్యక్షురాలుగా అనురాధ.. ప్రధాన కార్యదర్శిగా తేజేశ్వర్ గౌడ్



అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి : రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ శ్రీ సత్య సాయి జిల్లా కార్యవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సదరన్ స్టేట్స్ కోఆర్డినేటర్ వీరబోయిన నాగేశ్వరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లపాటి తిరుపతి నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య హాజరయ్యారు. సమావేశంలో ఆయుష్ డాక్టర్స్ ఎదుర్కొం టున్న సమస్యల గురించి చర్చించారు. రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ చేపడుతున్న కార్యక్రమాలు, లక్ష్యాల గురించి వివరించారు. ఈ సమావేశంలో లైఫ్ మెంబర్స్ గా చాలామంది జాయిన్ అయ్యారు.

### నూతన కమిటీ..

శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలుగా ప్రముఖ ఆయుర్వేద డాక్టర్.



మెడికల్ ఆఫీసర్ వై.అనురాధ బి ఏ ఎం ఎస్ , జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రముఖ హెూమియోపతి డాక్టర్. ప్రొఫెసర్. ఆర్ ఇమ్రాన్ ఖాన్ ఎండి (హెూమియో), జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రముఖ ఆయుర్వేద డాక్టర్ గోరంట్ల నుండి కె. తేజేశ్వర్ గౌడ్ ఎమ్మెస్, జిల్లా ట్రెజరర్ ప్రముఖ ఆయుర్వేద డాక్టర్ టి. మధుకర్ ఎండి ఆయుర్వేదం, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ప్రముఖ డాక్టర్. ఎస్.కె. మహమ్మద్ సాహెబ్ బి యు ఎం ఎస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విద్యార్థి నాయకునిగా జి.సుధాకర్ ను నియమించారు. సత్య సాయి బాబా జిల్లా కార్యవర్గ కమిటీకి రాష్ట్ర కార్యవర్గం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వీరి ఆధ్వర్యంలో ఆయుష్మ డాక్టర్ల ఐక్యత మరింత పెరుగుతుందని విశ్వాసాన్ని తెలియజేయడం జరిగింది. రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ వేగంగా విస్తరిస్తున్నది, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాకమిటీ లను ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ కుమారయ్య తెలిపారు.

## ప్రజలకు అందుబాటులోకి సోలార్ దుకాణం

### - తాడిపత్రిలో ప్రారంభించిన కొత్తపల్లి మల్లికార్జున

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి ప్రజలకు సోలార్ దుకాణం అందుబాటులోకి వచ్చినట్లు దుకాణం నిర్వాహకులు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున తెలిపారు. పట్టణంలోని మార్కండేయ స్వామి దేవాలయం ఎదురుగా నూతన దుకాణాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ, టిడిపి నాయకులు ఎస్వీ రవీంద్రారెడ్డి తదితరులు హాజరయ్యారు. అందరి సమక్షంలో అర్చకులు వేదమంత్రాలతో, ప్రత్యేక పూజలు జరిపి దుకాణ ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా దుకాణ నిర్వహికులు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున మాట్లాడుతూ బిల్డింగ్ పై ఖాళీగా ఉన్న స్థలంలో ఈ సోలార్ ని అమరచవచ్చునని తెలిపారు. గృహము,హాస్పిటల్ స్కూల్స్ మరియు తదితర అవసరం లకు యూనిట్లు ఆదా చేయడంలో లాభసాటిగా ఉంటుందన్నారు. ముఖ్యంగా మా దుకాణం నందు కేంద్రం ప్రవేశపెట్టిన పీ.ఎం సూర్య ఘర్ సోలార్ సబ్సిడీ స్కీమ్ అందుబాటులో ఉంటుందన్నారు. సోలార్ ఏర్పాటుకు బ్యాంకు లోన్ సదుపాయం కూడా కలదని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9346888696 నంబర్ సంప్రదించగలరని ఆయన కోరారు.



## ఎమ్మెల్సీగా శ్రీనివాసులు నాయుడు విజయం హర్షణీయం...

**– ఏపిటిఎఫ్ 1938 జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఏపీటీఎఫ్ 1938 మిత్ర సంఘాలు బలపరిచిన ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా శ్రీనివాసులు నాయుడు ( పి ఆర్ టి యు ) విజయం సాధించడం పట్ల ఏ పి టి ఎఫ్ 1938 అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. శ్రీనివాసులు నాయుడు విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్క ఏపీటీఎఫ్ మిత్రునికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా అశోక్ జన్మదిన వేడుకలు




హిందూపురం మేజర్ న్యూస్:–తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, నాలుగో వార్డ్ ఇంచార్జ్ అశోక్ జన్మదిన సందర్భంగా ఆ వార్డులోని యువకులు, ప్రజలు శివాలయం సర్కిల్ వద్ద పెద్ద ఎత్తున పాల్గొని బాణాసంచా పేల్చి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలను ఈ విధంగా మీరందరూ నిర్వహించడం చాలా సంతోషమని, మీరు చూపిస్తున్న ఇంతటి ప్రేమ అనురాగాలను మరువలేనని, ఇదేవిధంగా మీ అభిమానం ఎల్లవేళలా ఇలానే నాపై ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని ప్రార్థిస్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డులోని యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణలో పనిచేస్తున్న ఆంధ్ర హోంగార్డులను రాష్ట్రానికి బదిలీ చేయాలి : ఏఐవైఎఫ్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: తెలంగాణలో పనిచేస్తున్న పలువురు ఆంధ్ర హోంగార్డులను ఆంధ్రప్రదేశకు బదిలీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర, ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం . అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ తిప్పేయ్య నాయక్ కు అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ కి వినతి పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు చెందిన వేలమంది హోంగార్డులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ రాష్ట్ర విభజన తరువాత తెలంగాణలో ఉండిపోవాల్సి వచ్చిందని, వారంతా అక్కడ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులను వారి స్థానికత ప్రకారం మార్చటం జరిగిందని, హోంగార్డులను మాత్రం మార్చలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన హోంగార్డులు పనిచేస్తున్నారని, కుటుంబాలు ఆంధ్రప్రదేశ్ లోఉండటం వల్ల ఇబ్బందులు పడుతున్నారని, కొంతమంది పిల్లలు తెలంగాణలో చదువుతున్నారని, వారు భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ స్థానికతను కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. 11ఏళ్లుగా స్వరాష్ట్రాలకు వెళ్లాలని ఎదురుచూస్తున్నారు వారి సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం హోంగార్డుల బదిలీలకు అభ్యంతరం లేదని తెలిపిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించలేదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ హోంగార్డులను రాష్ట్రానికి బదిలీ చేసేంతవరకు వారికి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేయడానికి శ్రీకారం చుడుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాము తక్షణమే వారి సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్, జిల్లా సహాయక కార్యదర్శి ధనుంజయ్, జిల్లా సమితి సభ్యులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ వింగ్ మండల అధ్యక్షుడుగా హెచ్ కె హనుమంత్ రెడ్డి నియామకం.

**కురుబ సామాజిక వర్గం నుంచి వైఎస్ఆర్సిపి యూత్ మండల అధ్యక్షుడుగా హెచ్ కె హనుమంత్ రెడ్డి ని నియమించిన వైసీపీ అధిష్టానం**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి మండలంలో పలువురుకు పదవులు వరించాయి. ఇందులో భాగంగా హీరేహాళ్ మండలంలోని హొస గుడ్డం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు, కురుబ సామాజిక వర్గానికి చెందిన హెచ్ కె హనుమంత్ రెడ్డి మండల యూత్ అధ్యక్షుడిగా ఆయనను వైసీపీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు అయన సూర్య తో మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ జెండానే పరమపావిధిగా ఉన్నందుకు నేడు అధిష్టానం గుర్తించిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్రమశిక్షణ నాయకుడుగా పార్టీలో క్రియాశీలిక సామాజిక వర్గం కావడంతో ఆయనకుయూత్ అధ్యక్షుడుగా వరించిందని ఆయన వర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన అభిమానులు, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నియ మించిన పదవికి న్యాయం చేసే విధంగా కష్టపడతానని పార్టీ క్రమ శిక్షణలో భాగంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ఈ పదవి ఎన్నికకు సహకరించిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రాంరెడ్డి, రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మండల కేంద్రం కు చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు సింగడి మంజునాథ్ కు పంచాయతీ వింగ్ అధ్యక్షుడుగా ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదానికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం

**– జిల్లా రోడ్డు రవాణా అధికారి వీర రాజు**



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం కమ్మూరు గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై వివిధ శాఖల అధికారులు పరిశీలన జరిపారు.కూడేరు మండలం కమ్మూరు గ్రామం సమీపంలో ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో ఒక కారు అతివేగంగా వచ్చి ఆటోను ఢీకొనడంతో ముగ్గురు అక్కచెల్లెళ్ళు, మూడు నెలల పసికందు దుర్మరణం చెందారు. ఈ విషాదకర సంఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించింది. ప్రమాద స్థలాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించింది. దీనిలో భాగంగా సోమవారం ఉదయం జిల్లా రవాణా అధికారి వీరరాజు, మోటారు వాహన తనిఖీ అధికారి మనోహర్ రెడ్డి, జాతీయ రహదారుల డివిజన్ ఇంజనీర్ రాధిక, గుంతకల్లు డివిజన్ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, తహసీల్దార్ మహబూబ్ బాషా తదితరులు ప్రమాద స్థలాన్ని సందర్శించారు. ప్రమాదం జరిగిన రోడ్డును క్షుణ్ణంగా పరిశీలించారు .అధికారులు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన ప్రదేశం ప్రమాదకర మలుపు కాదని ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. అయితే ఈ ప్రమాదంపై సమగ్ర నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి పంపుతామని చెప్పారు. ఈ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి అధికారులు అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి అతివేగమే కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే రోడ్డు నిర్మాణంలో లోపాలు ఉన్నాయా? ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే అంశాలను కూడా పరిశీలిస్తున్నారు.ప్రమాద స్థలాన్ని పరిశీలించిన అధికారులు ఈ రోడ్డులో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై కూడా దృష్టి సారించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి అవసరమైన సూచనలు, సలహాలు ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ సంఘటనపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## అసభ్యకరంగా మాట్లాడారని స్టేషన్లో ఫిర్యాదు

**పెనుకొండ టౌన్, మేజర్ న్యూస్** పెనుగొండ నియోజకవర్గం లోని వెంకటగిరి పాలెం గ్రామానికి చెందిన వడ్డీ సునీత అనే మహిళ కియా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదు చేసింది ఫిర్యాదు మేరకు 2 తారీకున మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఆమె ఇంటి ముందు ఉతుకుతుండగా అదే గ్రామానికి చెందిన వడ్డీ మంజునాథ్ 50 సంవత్సరాలు మరియు వడ్డే వెంకటరమణ వచ్చి ఆమెను అసభ్యంగా వేధించేందుకు ప్రయత్నించారు ఆమె గట్టిగా అరిచి నందున మంజునాథ్ అక్కడ నుండి పారిపోయాడు తదుపరి రోజున 3 తారీకున మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఫిర్యాదు దారు తన కుమారునితో కలిసి ఇంటికి వెళ్తుండగా వడ్డీ మంజునాథ్ అతని భార్య పూజ మరియు ఇతర కుటుంబ సభ్యులు ఆమెను అడ్డుకొని అసభ్యంగా దూషిస్తూ ఆమె జుట్టు పట్టుకొని దాడి చేయడంతో పాటు కొట్టినారు ఫిర్యాదు ఆధారంగా వడ్డీ మంజునాథ్ అతని భార్య పూజ మరియు ఇతర సంబంధిత వ్యక్తులపై 2023 సెక్షన్లు 131 115(1)74.75(2)3(5) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది అందరూ కచ్చితంగా శాంతిభద్రతలు పాటించాలి మహిళలపై వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ శాఖ హెచ్చరిస్తుంది.

## నేడు రాంనగర్ యాదవ కళ్యాణ మండపంలో జనసేన కార్యవర్గ సమావేశం...

**– ఆవిర్భావ దినోత్సవంపై విస్తృత స్థాయి చర్చ**

**– జనసేన జిల్లా అధ్యక్షులు, టి సి వరుణ్**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జనసేన పార్టీ ఈనెల 14వ తేదీన పిఠాపురం వేదికగా నిర్వహిస్తున్న జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని అనంతపురం జిల్లా అధ్యక్షులు, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త టీసీ వరుణ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం స్థానిక రామ్ నగర్ కళ్యాణ మండపంలో అనంతపురం పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నాయకులు కార్యకర్తలు ఇన్చార్జులు, వీర మహిళలు, మండల అధ్యక్షులు రాష్ట్ర జిల్లా నగర పట్టణ కమిటీల సభ్యులు తప్పక హాజరుకావాలని సూచించారు. ఈ సమావేశంలో ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తీసుకోవలసిన చర్యలపై విస్తృతస్థాయిలో చర్చించడం జరుగుతుందన్నారు. కావున తప్పకుండా ప్రతి ఒక్కరూ సమావేశానికి హాజరు కావాలని వరుణ్ కోరారు.